LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,207 | పేజీలు -12 | శనివారం - 22 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-







# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కాల్సిందే

## నీటి ప్రాజెక్టులకు నిధులివ్వండి

★రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి చర్చలే కీలకమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు.

★మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

★తెలంగాణ సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించి వాటి పరిష్కార చర్యలను సూచించారు. రాష్ట్రాల మధ్య సమస్యలను చర్చలకే పరిమితం చేయకుండా నిర్ణయాలు తీసుకుని వేగంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

★కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రత్యేక ప్రయోజనాలను కోరడం లేదని, ఇప్పటికే ఏర్పాటైన న్యాయపరమైన వ్యవస్థల ద్వారా రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటానే కోరుతున్నామని భట్టి స్పష్టం చేశారు.

★కృష్ణా జలాల వంటి అంశాలు ట్రిబ్యునల్‌కు వెళ్లకుండా, కమిటీ అవసరం లేకుండా, మరో దఫా ఉత్తర ప్రత్యుత్తరాలు లేకుండానే పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు.

★పాలమూరు--రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల అంశాలను ఏర్పాటు చేసిన న్యాయ ప్రక్రియ ద్వారానే పరిష్కరించాలన్నారు.



రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి చర్చలే కీలకమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ సమస్యలను ఈ సందర్భం గా ప్రస్తావించి వాటి పరిష్కార చర్యలను సూచిం చారు. రాష్ట్రాల మధ్య సమస్యలను చర్చలకే పరిమితం చేయకుండా నిర్ణయాలు తీసుకుని వేగంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రత్యేక ప్రయోజనాలను కోరడం లేదని, ఇప్పటికే ఏర్పాటైన న్యాయపరమైన వ్యవస్థల ద్వారా మిగతా 2లో

# ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను

## షావుకారు జానకి మృతిపట్ల లోకేశ్ సంతాపం

●విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన

●ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలేకపోతున్నానని వ్యాఖ్య

●పాఠశాలల్లో శారీరక దండనలకు చోటులేదని స్పష్టీకరణ

●ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి మిగతా 2లో



## నాకు స్వాగతం పలుకుతున్నారేమో అనుకున్నా!

⌘గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య

⌘తొలి రోజు అనుభవం ఒక పీడకల అంటూ వ్యాఖ్యలు

⌘పెద్దల సభలో వైసీపీ సభ్యులు గద్దల్లా వ్యవహరించారని విమర్శలు

⌘దళిత ఛైర్మన్‌ను అవమానిస్తూ సభా గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం

⌘మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలతో నిరుద్యోగులను భయపెడుతున్నారని వెల్లడి

శాసనమండలిలో తన తొలిరోజు అనుభవం ఓ పీడకలలా మిగిలిపోయిందని, పెద్దల సభలో వైసీపీ సభ్యులు "పెద్దల్లా" కాకుండా "గద్దల్లా" వ్యవహ రించి సభా గౌరవాన్ని మంటగలిపారని నూతన ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించి, చట్టాలను సమీక్షించాల్సిన మండలిలో నినాదాలు, గందరగోళంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మిగతా 2లో

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది



❄కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతున్నాయన్న నారాయణ

❄సీఎం తప్పులు చేయకుండా ఉంటేనే మంత్రుల్లో భయం ఉంటుందని వ్యాఖ్య

❄కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న సీపీఐ నేత

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మిగతా 2లో

## అటవీ భూములను ప్రతి అంగుళం పరిరక్షించాలి



కర్ణాటక అటవీశాఖ అనుసరిస్తున్న తరహాలో అత్యాధునిక సాంకేతిక పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తేవడం ద్వారా రాష్ట్రంలోని అటవీ భూమిని ప్రతి అంగుళం పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర అటవీశాఖ బృందం ఇటీవల కర్ణాటకలో పర్యటించి, అక్కడి అటవీ ఐటీ విభాగం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, పూర్తి వివరాలతో నివేదికను అందించింది.

కర్ణాటక అటవీశాఖ అనుసరిస్తున్న తరహాలో అత్యాధునిక సాంకేతిక పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తేవడం ద్వారా మిగతా 2లో

# కేంద్ర మంత్రికో నీతి.. మీ తండ్రీ కుమారులకో నీతా?

## మహిళలకు వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు: వైఎస్ జగన్

●విద్యాశాఖ మంత్రి లోకేశ్ తక్షణం రాజీనామా చేయాల్సిందే : వైఎస్ జగన్

●తప్పు ఒప్పుకుంటారు గానీ సీబీఐ ఎంక్వైరీ ఎందుకు వేయరు?

●పరీక్షా పత్రం రూపొందించేది, పరీక్ష నిర్వహించేది ఒక్కరేనా?

●ఈ రెండు బాధ్యతలు ఒకే వ్యక్తి నిర్వహించిన చరిత్ర ఎన్నడూ లేదు



శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలకు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపారు. "నా అక్క చెల్లెమ్మలందరికీ వరలక్ష్మీవ్రత శుభాకాంక్షలు. మిగతా 2లో

## కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం

●ఇరాన్‌కు అణ్వాయుధం దక్కనివ్వబోమని స్పష్టీకరణ

●యుద్ధ ప్రభావంతో ఇంధన ధరలు పెరగవచ్చని అంగీకారం

●ఇరాన్ నౌకా, వైమానిక శక్తి బలహీనపడిందని వ్యాఖ్య

●ఇరాన్ అణ్వాయుధం పశ్చిమాసియాకు ముప్పు అని హెచ్చరిక



ఇరాన్‌కు చెందిన కీలక జలమార్గాలపై అమెరికా ఇప్పటికే గణనీయమైన నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. మిగతా 2లో

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## స్థానిక ఎన్నికల్లో భిన్నమైన వ్యూహంతో.. అనుసరించాల్సిన విధివిధానాల రూపకల్పనకు కమిటీ

★మెరుగైన స్థాయిలో జనసేన పోటీ

★తగిన స్థానాలను ఎమ్మెల్యేలు గుర్తించాలి

★రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతాల వారీగా అక్కడి రాజకీయ, సామాజిక పరిస్థితులను బట్టి వ్యూహాలు ఉంటాయి



అమరావతి: 'వైకాపా దాష్టీక పాలనకు చరమగీతం పాడాలనే సంకల్పంతోనే గత శాసనసభ ఎన్నికల్లో జనసేన పార్టీ 21 స్థానాలకే పరిమితమై పోటీ చేసింది. ఆ వ్యూహం ఆ ఎన్నికలకే పరిమితం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతాల వారీగా అక్కడి రాజకీయ, సామాజిక పరిస్థితులను బట్టి మిగతా 2 లో

## ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి



❖ఈ నెల 24న ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్

❖తన క్యాంప్ కార్యాలయంలో బంద్ పోస్టర్ ను ఆవిష్కరించిన జగదీశ్ రెడ్డి

❖ఆటో కార్మికుల రక్షణకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 24న చేపట్టబోయే ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ పోస్టర్‌ను బీఆర్‌టీయూ నాయకులు, మిగతా 2లో

## 'డైవర్షన్ కోసమే మరోసారి తెరపైకి వివేకా కేసు'



▸▸డీఎస్సీ అక్రమాలు, పోలీసులు ప్రయాణిస్తున్న కారులో గంజాయి దొరికిన ఘటన, సుగాలి ప్రీతి తల్లి వీల్‌చైర్ యాత్రను అడ్డుకోవడం, అధికార పార్టీ ఎంపీ కుమారుడు కారు నడుపుతూ యువతిని ఢీకొట్టి చంపిన ఘటన వంటి దారుణమైన అంశాలపై రాష్ట్ర ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వివేకా హత్య కేసును మరోసారి తెరపైకి తెచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు.

▸▸ఆ దిశలోనే తొలిసారి ఈడీని రంగ ప్రవేశం చేయించి, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో సోదాలు చేయిస్తున్నారని ఆయన తెలిపారు.

డీఎస్సీ అక్రమాలు, పోలీసులు ప్రయాణిస్తున్న కారులో గంజాయి దొరికిన ఘటన, సుగాలి ప్రీతి తల్లి వీల్‌చైర్ యాత్రను అడ్డుకోవడం, అధికార పార్టీ ఎంపీ కుమారుడు మిగతా 2లో

## రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

●ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఎవరికీ ప్రయోజనం ఉండదు

●న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు ఈ సమస్యలను పరిష్కరించలేవు

●సెప్టెంబర్‌లో 4 రాష్ట్రాల సీఎంలతో ఢిల్లీలో భేటీ నిర్వహిస్తాం



దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి దేశ ప్రగతికి మూలాధారమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జలవివాదాలను న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు పరిష్కరించలేవని.. మిగతా 2లో

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy



## కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం

త్వరలో పూర్తి నియంత్రణ తమ చేతికి వస్తుందని అన్నారు. అదే సమయంలో ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేయనివ్వబోమని మరోసారి స్పష్టం చేశారు.మాజీ ప్రత్యేక న్యాయవాది మైకెల్ కోహెన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ జలమార్గాల గురించి మాట్లాడుతున్నారనేది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పలేదు.ఇరాన్‌పై సైనిక చర్యల కారణంగా అమెరికన్లకు పెట్రోల్, ఇంధన ధరలు కొంత పెరగవచ్చని కూడా అంగీకరించారు. అయినా ఇరాన్‌ను అణ్వాయుధం తయారు చేయకుండా అడ్డుకోవడం మరింత ముఖ్యమని చెప్పారు.ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం తీవ్రంగా బలహీనపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి కీలక నాయకులు కూడా లేకపోవడంతో చర్చల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం కష్టంగా మారిందన్నారు.ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యం భారీగా దెబ్బతిన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, కరెన్సీ విలువ పడిపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు.ఇరాన్ అణ్వాయుధం తయారుచేసే దశకు కేవలం రెండు వారాల దూరంలో ఉందని తమకు సమాచారం ఉందని ట్రంప్ చెప్పారు. అందుకే ఇరాన్ అణు కేంద్రాలపై బీ-2 బాంబర్లతో దాడి చేశామని తెలిపారు. ప్రతి బాంబు లక్ష్యాన్ని ఛేదించిందని పేర్కొన్నారు.ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉంటే ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా దేశాలకు భారీ ముప్పు ఉండేదని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్ భద్రతలో తన పాత్ర కీలకమని కూడా వ్యాఖ్యానించారు.

## రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

పరస్పర సంప్రదింపులతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదని.. అయితే ఆ నెపంతో నీటిని సముద్రంలోకి వదిలేస్తూ ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఏ ఒక్కరికీ ప్రయోజనం ఉండదన్నారు. అందుకే తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించడానికి సెప్టెంబర్ తొలి వారంలో ఢిల్లీలో ఆయా రాష్ట్రాల సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని అమిత్ షా ప్రకటించారు. తమిళనాడులోని మహాబలిపురంలో గురువారం జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ భేటీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడంతో), తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్, ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్, కేరళ వి.డి.సతీశన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో కృష్ణా జలాల పంపిణీపై తీర్పును ప్రకటించగా, ఇంకా ఆ తీర్పును నోటిఫై చేయలేదని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. 10 నిమిషాల్లో జరగాల్సిన పని 13 ఏళ్లు గడిచినా పరిష్కారం కాలేదని, ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయకపోయినా..ఆ తీర్పులో జరిపిన కేటాయింపుల ఆధారంగా కృష్ణా జలాలను వాడుకోవడానికి అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన కోరగా చర్చలతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని అమిత్‌షా సూచించారు.

## నాకు స్వాగతం పలుకుతున్నారేమో అనుకున్నా!

శుక్రవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కౌన్సిల్‌లో వైసీపీ సభ్యుల తీరు తనను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్నారు.ముందుగా, తనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆమోదం తెలిపిన గవర్నర్‌కు వర్ల రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు సభ వాయిదా పడగా, ఎమ్మెల్సీగా కార్యకలాపాల్లో పాల్గొనేందుకు నిన్న తొలిసారి సభలో అడుగుపెట్టానని చెప్పారు. సభలోకి అడుగుపెట్టగానే పెద్ద ఎత్తున గందరగోళం కనిపించింది. కొత్త సభ్యుడిగా నాకు స్వాగతం పలుకుతున్నారేమో అని తొలుత భావించాను. కానీ, కాసేపటికే వైసీపీ సభ్యులు సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని అర్థమైంది. ఛైర్మన్ మోషేన్ రాజు ఆసీనులై ఉండగా, ఆయనకు ఇరువైపులా నిలబడి, ముఖానికి అడ్డంగా ప్లకార్డులు పెట్టి, మైక్రోఫోన్ లాక్కొని పెద్దగా నినాదాలు చేశారు. వారి ప్రవర్తన చూసి తీవ్రంగా కలత చెందాను" అని తన తొలిరోజు అనుభవాన్ని వివరించారు.దళిత వర్గానికి చెందిన ఛైర్మన్ మోషెన్ రాజును వైసీపీ సభ్యులు ఉద్దేశపూర్వకంగా అవమానిస్తున్నారని రామయ్య ఆరోపించారు. "ఒక దళిత నాయకుడు ఆ స్థానంలో కూర్చొని సభను నడపడం వారికి ఇష్టం లేదా? ఆయన వయసును, హోదాను కూడా గౌరవించడం లేదు. ఇది పెద్దల సభ ఔన్నత్యాన్ని దెబ్బతీయడమే. పెద్దరికం వయసుతో రాదు, ప్రవర్తనతో వస్తుంది. 25 ఏళ్ల యువకుడు కూడా తన నడవడికతో పెద్దమనిషి అనిపించుకోవచ్చు. కానీ, మండలిలో వైసీపీ సభ్యుల తీరు అల్లరి మూకలను తలపిస్తోంది" అని మండిపడ్డారు.ఈ గందరగోళం వెనుక వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందని వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు. "సభలో ఎవరు ఎంత గట్టిగా అరిచారు, ఎవరు ఛైర్మన్‌ను ఎంతలా అడ్డుకున్నారు అని సెల్ఫీలు, వీడియోలు తీసుకుని జగన్‌కు పంపుతున్నారు. దానికి ఆయన 'వెరీ గుడ్, యూ ఆర్ పాస్డ్' అని ప్రోత్సహిస్తున్నారు. సభను అడ్డుకోవడానికే జగన్ వారిని పంపించారా? ఇది ప్రజాస్వామ్యమా?" అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ పై ఈర్ష్య, ద్వేషంతోనే వైసీపీ నేతలు సభలో అసభ్యకర సైగలు చేస్తూ, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 169, 171 ప్రకారం మండలి ఒక సమీక్షా సభ అని, చట్టసభ చేసిన బిల్లులను లోతుగా పరిశీలించి సూచనలు చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. అలాంటి సభను వ్యక్తిగత కక్ష సాధింపులకు వేదికగా మార్చడం దుర్మార్గమన్నారు.మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది

కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోందని అన్నారు. కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుందని చెప్పారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదని, ఎన్నికలలో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని చెప్పారు. అంతే కాకుండా తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో పలువురు నేతల మధ్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇటీవల పరకాల ఎమ్మెల్యే టికెట్ తనదే అంటూ కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో పార్టీలో కుదుపులు మొదలయ్యాయి. అంతేకాకుండా ఆమె సీఎం రేవంత్ పైనే నేరుగా అవినీతి ఆరోపణలు, విమర్శలు చేశారు. మరోవైపు తుంతుర్తిలో రాజగోపాల్ రెడ్డి, మందుల సామేలు మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. వీటితో పాటు వనపర్తి కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి మధ్య వార్ నడుస్తోంది.తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతున్నాయని, నాయకుల మధ్య సవతుల పోరు నడుస్తోందని సీపీఐ సీనియర్ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతల అంతర్గత విభేదాల కారణం వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకుంటోందని ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా తప్పులు చేయకుండా నిక్కచ్చిగా వ్యవహరించినప్పుడే మంత్రులు, కిందిస్థాయి అధికారులలో భయం ఉంటుందని నారాయణ పేర్కొన్నారు. సీఎం ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి పూర్తిస్థాయిలో పాలనపైనే దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో నిషేధిత 22ఏ భూముల నిబంధనలను కొందరు అధికారులు, నాయకులు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయమన్నారు.

## ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి

ఆటో డ్రైవర్లతో కలిసి సూర్యాపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఈ-ఆటోలను కేటాయించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని, ఆటో కార్మికుల రక్షణకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఇంధన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచడంతో పాటు ఓలా, ఉబర్, రాపిడోలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే సొంతంగా యాప్‌ను ప్రారంభించాలని సూచించారు. బైక్ టాక్సీల అక్రమ రవాణాను అరికట్టాలని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు వారిని ఈ-చలాన్ల నుంచి మినహాయించాలని కోరారు.హైదరాబాద్‌లో ఇతర జిల్లాల ఆటోల అక్రమ రవాణాను అరికట్టాలని, వాహన సారథి లైసెన్స్ విధానాన్ని కొనసాగిస్తూ జీవో 60 ప్రకారం రేడియం స్టిక్కరింగ్ నుంచి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు ప్రమాద బీమాతో పాటు సాధారణ మరణాలకు కూడా బీమా వర్తింపజేయాలని, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 24న నిర్వహించే బంద్‌కు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## 'డైవర్షన్ కోసమే మరోసారి తెరపైకి వివేకా కేసు'

కారు నడుపుతూ యువతిని ఢీకొట్టి చంపిన ఘటన వంటి దారుణమైన అంశాలపై రాష్ట్ర ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వివేకా హత్య కేసును మరోసారి తెరపైకి తెచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు.ఆ దిశలోనే తొలిసారి ఈడీని రంగ ప్రవేశం చేయించి, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో సోదాలు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. దాని వల్ల ఏదో విజయం సాధించినట్లు ఎల్లో మీడియా విష ప్రచారం చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన గడికోట శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. ప్రెస్‌మీట్‌లో ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:డీఎస్సీ అక్రమాలపై నాలుగు రోజులుగా సీబీఐ విచారణ కోరుతున్నాం. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? గత ప్రభుత్వంలో గ్రూప్-1 అవకతవకలు జరిగాయని మీరు ఆరోపిస్తున్నారు కదా.. వాటిపై సీబీఐ విచారణకు మేము సిద్ధం. మరి మీ హయాంలో జరిగిన డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా? పోలీసులు ప్రయాణిస్తున్న కారులో గంజాయి దొరికిన ఘటనపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో గంజాయి అరాచకాలు పెరిగిపోతుంటే, యువత తప్పుదోవ పడుతుంటే దానిపై మాట్లాడకుండా ఎందుకు డైవర్షన్ చేస్తున్నారు?న్యాయం కోసం శాంతియుతంగా వీల్‌చైర్‌లో యాత్ర చేస్తున్న సుగాలి ప్రీతి తల్లిని ఎందుకు అడ్డుకున్నారు? ఎందుకు హింసించారు? ఆ తల్లికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అధికార పార్టీకి చెందిన ఎంపీ కుమారుడి హిట్ అండ్ రన్ ఘటనపైనా ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. ఒక యువతిని కారుతో ఢీకొట్టి చంపిన ఘటనపై సమాధానం చెప్పకుండా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఇన్ని దారుణమైన అంశాలు ఉన్నాయి. వీటిపై ప్రజల్లో చర్చ జరుగుతోంది.

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కాల్సిందే

రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటానే కోరుతున్నామని భట్టి స్పష్టం చేశారు.కృష్ణా జలాల వంటి అంశాలు ట్రిబ్యునల్‌కు వెళ్లకుండా, కమిటీ అవసరం లేకుండా, మరో దఫా ఉత్తర ప్రత్యుత్తరాలు లేకుండానే పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు. పాలమూరు--రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల అంశాలను ఏర్పాటు చేసిన న్యాయ ప్రక్రియ ద్వారానే పరిష్కరించాల న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణతో పాటు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 అమలుకు పుష్కరకాలం పూర్తయినా తెలంగాణ--ఏపీ మధ్య అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని భట్టి విక్రమార్క వివరించారు. షెడ్యూల్--9లోని 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను కేంద్ర హోంశాఖకు ఇప్పటికే సమరి?పంచిందని తెలిపారు. షెడ్యూల్--10 సంస్థల ఆస్తుల విభజనపై కూడా చట్ట నిబంధనల ప్రకారమే పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. నీటి భద్రత, ఇంధనం, వాతావరణ మార్పులు, పట్టణీకరణ, లాజిస్టిక్స్ వంటి అంశాల్లో దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సహకారం అవసరమన్నారు. తదుపరి 32వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుందని భట్టి ఈ సందర్భంగా ప్రకటించారు. ఖమ్మం అర్బన్: తెలంగాణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయడం, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణకు ఏపీ వాటా నిధుల విడుదల, ఆయిల్‌పామ్ గెలలు టన్నుకు రూ.25 వేల కనీస ధర, భద్రాచలం--ఏలూరు రహదారికి జాతీయ రహదారి హోదా కల్పించడంపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణకు, నక్కలగండి ప్రాజెక్టు పనులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూలు-9లో గల 23 కార్పొరేషన్లపై ఇప్పటికే తన అభిప్రాయాలు, డిమాండ్లను కేంద్ర హోం శాఖకు సమర్పించామని, వీటిపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. 10వ షెడ్యూలులోని సంస్థలను విభజించాలన్న ఆంధ్రప్రదేశ్ డిమాండ్లకు విభజన చట్టంలో స్పష్టమైన ఆధారం ఏదీ లేదని పేర్కొంది. దక్షిణ ప్రాంతీయ మండలి (ఎస్‌జడ్‌సీ) 31వ సమావేశంలో భట్టి మాట్లాడుతూ నదుల దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నది పరీవాహకంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాన్ని వర్తింపజేయాలని కోరారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌మధ్య కృష్ణా జలాల కేటాయింపు సమస్యకు చట్టపరమైన ప్రక్రియ ద్వారా త్వరగా పరిష్కారం కనుగొనాలని విన్నవించారు. పాలమూరు-రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడి.. కేంద్రం ఆర్థికంగా సహకరించాలని కోరారు. కాళేశ్వరంలోని మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కూడా నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. విభజన చట్టంలోని షెడ్యూలు-9లో గల 23 కార్పొరేషన్ల విభజనపై తెలంగాణ ప్రభుత్వం తన అభిప్రాయాలను కేంద్ర హోంశాఖకు ఇప్పటికే సమర్పించిందని గుర్తుచేశారు. షెడ్యూలు-10లోని సంస్థలను విభజించాలన్న ఏపీ డిమాండ్ న్యాయసమ్మతం కాదని స్పష్టంచేశారు. ఎస్‌జడ్‌సీ 32వ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని అమిత్‌షాను కోరారు.భద్రాచలం పరిసరాల్లోని 19 రెవెన్యూ గ్రామాలతో కూడిన 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని అమిత్‌షాను, ఏపీ సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. యటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలకు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం 282 కిలోమీటర్ల దూరంలో ఉండగా, కొత్తగూడెం జిల్లా కేంద్రం 40కిలోమీటర్ల దూరంలోనే ఉందని గుర్తుచేశారు. భద్రాచలం ఆలయం తెలంగాణలో ఉండగా, ఆలయానికి సంబంధించిన భూము ల్లో చాలావరకు ఏపీలో ఉండటం వల్ల ఆలయ పరిపాలనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి



అమరావతి: 'వైకాపా దాష్టీక పాలనకు చరమగీతం పాడాలనే సంకల్పంతోనే గత శాసనసభ ఎన్నికల్లో జనసేన పార్టీ 21 స్థానాలకే పరిమితమై పోటీ చేసింది. ఆ వ్యూహం ఆ ఎన్నికలకే పరిమితం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతాల వారీగా అక్కడి రాజకీయ, సామాజిక పరిస్థితులను బట్టి వ్యూహాలు ఉంటాయి. అందుకు తగ్గట్టు స్థానిక ఎన్నికల్లో జనసేన ప్రభావశీలంగా, మెరుగైన స్థాయిలో నిలబడుతుంది' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకే పరిమితం కాకుండా వారి ప్రాంతాల్లో జనసేన బలాబలాలను బేరీజు వేసుకుని పోటీ చేసేందుకు తగిన స్థానాలను గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. శాసనసభ ప్రాంగణంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో పవన్‌కల్యాణ్ అధ్యక్షతన జనసేన శాసనసభాపక్ష సమావేశం జరిగింది. మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన విధివిధానాల రూపకల్పన, క్షేత్రస్థాయిలోని పార్టీ శ్రేణుల ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు 9-11 మంది ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులతో ప్రత్యేక కమిటీ నియమిస్తాం' అని అన్నారు. ప్రజాప్రతినిధులు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్న పవన్‌కల్యాణ్ ఎన్నికల సంసిద్ధతపై వారికి దిశా నిర్దేశం చేశారు. దాడులకు ఎదురొడ్డిన వారి స్ఫూర్తికి విలువ ఇచ్చేలా నిలబడతాం..: 'జనసైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి పాలకులు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను నామినేషన్ కూడా వేయనివ్వకుండా అడ్డుకున్నారు. జనసేన నాయకులు ఆ దాడులు, ఒత్తిళ్లకు ఎదురొడ్డి ధైర్యంగా నిలబడి పోటీ చేశారు. వారి స్ఫూర్తికి విలువ ఇచ్చేలా ఈసారి జనసేన నిలబడుతుంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన ఎంత బలంగా నిలబడితే అంత మెరుగైన ఫలితం ఉంటుంది. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన శ్రేణులు ధైర్యంగా నిలబడ్డాయి. ఆ స్ఫూర్తి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి దోహదపడింది' అని పవన్‌కల్యాణ్ అన్నారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు: 'జనసేన పార్టీ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల పార్టీ శ్రేణుల్లో అసహనం నెలకొంది' అని పలువురు ఎమ్మెల్యేలు అధినేత దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. పార్టీ శ్రేణుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని పవన్‌కల్యాణ్ అన్నారు. రాజకీయంగా వారిని బలోపేతం చేసేలా ముందుకు వెళ్దామని, వారికి మెరుగైన అవకాశాలు కల్పిద్దామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌నాగబాబు, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేష్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికో నీతి.. మీ తండ్రీ కుమారులకో నీతా?

సర్వమంగళ ˇకారిణి లక్ష్మీదేవి అనుగ్రహంతో, ప్రతి ఇల్లు సిరిసంపదలతో సుఖశాంతులతో ఆరోగ్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను" అని వైఎస్ జగన్ పేర్కొన్నారునా అక్క చెల్లెమ్మలందరికీ వరలక్ష్మీవ్రత శుభాకాంక్షలు. సర్వమంగళ కారిణి లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి ఇల్లు సిరిసంపదలతో, సుఖశాంతులతో, ఆరోగ్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటు న్నాను.మెగా డీఎస్సీ 2025 నియామకాల్లో తప్పులపై ప్రశ్నిస్తే అబ్బాకొడుకులు గింజుకుంటారే గానీ సీబీఐ విచారణకు అంగీకరించడం లేదంటూ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ల వ్యవహార శైలిని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండగట్టారు. 'నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మరి అదే ఎన్‌డీఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు, ఆయన కుమారుడికి వేరే నీతి ఉంటుందా?' అని సూటిగా ప్రశ్నించారు. మెగా డీఎస్సీ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు.గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ 2025 కుంభకోణం, ఏపీపీఎస్సీ 2018 గ్రూప్--1ల నియామకాలపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అసెంబ్లీలో మాట్లాడిన మాటల వీడియోలను చూపుతూ.. వారు చెబుతున్నవన్నీ అబద్ధాలేనంటూ సాక్ష్యాధారాలతో కడిగిపారేశారు. మెగా డీఎస్సీ విషయంలో లీకేజీ, అక్రమాలపై తాము ఇప్పటివరకూ ఏ అంశాలనైతే ప్రజలముందు ఉంచామో అవన్నీ వాస్తవమేనని క్రమంగా ప్రభుత్వమే అంగీకరించే పరిస్థితిలోకి వచ్చిందని వైఎస్ జగన్ తెలిపారు. ఇవన్నీ గట్టిగా ప్రస్తావిస్తామనే తమకు ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదని, చివరకు ప్రతిపక్షం లేకుండానే సభను నడుపుతున్నారని చెప్పారు. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్షం తమదని, ప్రతిపక్ష నాయకుడిగా తనను గుర్తిస్తే, సభా నాయకుడు సీఎంతో సమానంగా సమయం ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి గుర్తించడం లేదన్నారు. గ్రౌండ్‌లో ప్రత్యర్థి జట్టు లేనిచోట.. బౌలింగ్, ఫీల్డింగ్ లేకుండా తండ్రీ కుమారులు ఇద్దరూ బ్యాటింగ్ చేస్తూ, తాము అద్భుతంగా చేశామని తమకు తాము కితాబు ఇచ్చుకుంటున్నారంటూ వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. మెగా డీఎస్సీ పేపర్ లీకేజీ, అక్రమాలపై చర్చ చేపట్టాలంటూ నాలుగు రోజులపాటు శాసన మండలిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు స్తంభింపచేశారని తెలిపారు. అసెంబ్లీలో మాట్లాడతారేగానీ పక్కనే ఉన్న మండలిలో మాత్రం చర్చకు ముందుకు రావడం లేదన్నారు. ఎందుకంటే అక్కడ తమ పార్టీ బలం ఉంది కాబట్టి చర్చ జరిగితే వారి తప్పులన్నీ బయటకు వస్తాయని, డీఎస్సీలో తప్పులు జరిగాయి కాబట్టి, సీబీఐ విచారణ చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది కాబట్టి జరిగిన దానికి బాధ్యత వహిస్తూ లోకేశ్ రాజీనామా చేసి తప్పుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ తేటతెల్లం అవుతోంది కాబట్టి అక్కడ చర్చించడానికి ముందుకు రావడం లేదని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మెగా డీఎస్సీ స్కామ్‌ను అంశాలవారీగా ఎండగడుతూ వైఎస్ జగన్ ఏమన్నారంటే..డీఎస్సీ పరీక్ష ప్రశ్నల తయారీ అనేది ఒక అంశం. పరీక్ష నిర్వహణ అనేది మరో అంశం.

# ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను

నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు."ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.అలనాటి ప్రముఖ నటి, పద్మశ్రీ షావుకారు జానకి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. జానకి భౌతికంగా దూరమైన ఆమె నటించిన పాత్రల ద్వారా అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సీఎం అన్నారు. వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని మంత్రి లోకేశ్ కొనియాడారు.అదేవిధంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించామని శాసనసభలో ప్రకటించారు.ఇవాళ శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 103కి చేరిందని, కళాశాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేక పథకం కింద ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, ధ్వంసమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు ల్యాబ్స్, కంప్యూటర్లు, బెంచీలను ఎమ్మెల్యే కోటా నిధుల (గ్రా4) కింద సమకూర్చుకోవాలని సూచించారు. ఒక్కో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించడానికి సుమారు రూ.15 కోట్లు ఖర్చవుతుం దని, దశలవారీగా అన్ని కాలేజీలకు మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో గ్రంథాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని లోకేశ్ తెలిపారు. కడపలో గ్రంథాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాబోయే తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు చెందాల్సిన సెస్సు నిధులను ట్రెజరీకి మళ్లించిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ నిధులను తిరిగి గ్రంథాలయ శాఖకు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.మంగళగిరిలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీ విజయవంతమైందని, రాత్రి 8 గంటల తర్వాత కూడా 300 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తామన్నారు.

# అటవీ భూములను ప్రతి అంగుళం పరిరక్షించాలి

రాష్ట్రంలోని అటవీ భూమిని ప్రతి అంగుళం పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అటవీశాఖ బృందం ఇటీవల కర్ణాటకలో పర్యటించి, అక్కడి అటవీ ఐటీ విభాగం అనుసరిస్తున్న విధానాలను అధ్యయం చేసి, పూర్తి వివరాలతో నివేదికను అందించింది. ఆ నివేదికను పరిశీలించిన పవన్ గురువారం అధికారులకు పలు సూచనలు చేశారు. కర్ణాటకలో సత్ఫలితాలిచ్చిన పలు విధానాలను రాష్ట్రంలోనూ అమలు చేయాలని సూచించారు. అడవిలో ప్రతి అణువు పర్యవేక్షించేలా.. కొత్తగా నిర్మిస్తున్న అరణ్యారామంలో ఆధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు. జియో స్పేషియల్ డ్యాష్‌బోర్డు, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, కెమేరా ట్రాప్‌ల ద్వారా వన్యప్రాణుల సంఖ్య లెక్కింపు, అటవీ మార్గాల్లో ప్రయాణించే వాహనాల ట్రాకింగ్, గస్తీ, అడవుల్లో అగ్ని ప్రమాదాలు, మానవ-వన్యప్రాణుల ఘర్షణ తదితర ఘటనలపై ఐసీసీసీ నుంచి పర్యవేక్షణ జరగాలని నిర్దేశించారు. అటవీశాఖ సిబ్బందిలో జవాబుదారీ తనం పెంచేలా కర్ణాటకలో మాదిరిగా ఈ-గస్తు మొబైల్ అప్లికేషన్ ఉపయోగపడుతుందన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో పంట నష్టానికి పరిహారం చెల్లించే ప్రక్రియను డిజిటలీకరణ చేయాలని పవన్ ఆదేశించారు.రాష్ట్రంలో అటవీ భూముల సంరక్షణ, వన్యప్రాణుల కదలికల పర్యవేక్షణపై ఆ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా కోసం కర్ణాటక అటవీ శాఖ అమలు చేస్తున్న అత్యాధునిక సాంకేతిక వ్యవస్థను రాష్ట్రంలోనూ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు తాడేపల్లిలో నిర్మిస్తున్న 'అరణ్యారామం'లో కర్ణాటక మోడల్ మాదిరిగా 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (×జజజ)ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించడమే గాక అటవీ కార్యకలాపాలపైనా ఈ సెంటర్ ద్వారా నిరంతర డిజిటల్ నిఘా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి వస్తే అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకోవడంతో పాటు అటవీ నేరాల నియంత్రణ, వన్యప్రాణుల రక్షణ, కార్చిచ్చు వంటి ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం చాలా సులభతరం అవుతుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.కాగా అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు నేతృత్వంలోని రాష్ట్ర బృందం ఇటీవల కర్ణాటకలో మూడు రోజుల పాటు పర్యటించింది. అక్కడ వినియోగిస్తున్న ఐటీ విధానాలు, జీఐఎస్ సాంకేతికత, మొబైల్ అప్లికేషన్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరుపై సమగ్ర అధ్యయనం చేసింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

జనరల్ న్యూస్

శనివారం - 22- ఆగష్టు - 2026

# బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్..




ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఆగస్టు 22(లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 97ను రద్దుచేసి జీఓ 90 అమలు చేయాలని బీఆర్ఎస్ వి జిల్లా శాఖ అధ్యక్షుడు ధరణి రాజేష్(దీ=ాం ణఅర్తీఅష్ ాతీవంఱఎవత్ ఇష్ట్ఘతీఘఅఱ ఘ౧వంష్ట్ర) డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్ లో జీవో 97 ను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశల మేరకు +ూ నెంబర్ 97ను రద్దు చేసి 90 ని అమలు పరచాలని లాల్ టెక్డి పాల్ టెక్నిక్ కలశాల ఆవరణలో బీఆర్ఎస్ వి నాయకులు కళాశాల విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ధరణి రాజేష్ బి.ఆర్.ఎస్.వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 'శక్తి' పథకం, పాలిటెక్నిక్ కళాశాలల పునర్వ్యవస్థీకరణపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంటుందని విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం ప్రభుత్వానికి అలవాటైందని పాలిటెక్నిక్ విద్యార్థులకు దీ.ఎవఎష్ట్ర సహా ఉన్నత విద్యకు ఉన్న అవకాశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదని జి.ఓ. నం.97 వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా ప్రభుత్వం కంకణం కట్టుకుందని విమర్శించారు. ఈ శక్తి పథకాన్ని అదేవిధంగా జీవో నెంబర్ 97 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 90 ని అమలులోకి తేవాలని కోరుతూ లేని ఎడల బిఆర్ఎస్వి తరఫున పెద్ద మొత్తంలో ఆందోళన చేస్తామని ధరణి రాజేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు నరేష్ రాథోడ్ అన్వేష్ కుమ్ర కోటేష్ కేంద్రే అశోక్ మదసు దినేష్ పవర్ రామ్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు పొందాలి

స్వయంగా ఫారం--6 నింపిన ఎమ్మెల్యే బొజ్జు

రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ . ప్రక్రియలో యువత భాగస్వామ్యం కావాలి

డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్, ఆగస్టు 21 (లోకల్ గైడ్): భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. యువతకు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేలా రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని నమ్మిన రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభమైన ప్రక్రియలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ఒక యువకుడికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్వయంగా ఫారం--6 దరఖాస్తును నింపి, ఓటు హక్కు నమోదుకు శ్రీకారం చుట్టారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన యువతకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఫారం--6 దరఖాస్తు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూనే.. నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ.. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి పనులతోనే టీఆర్ఎస్లో చేరికలు

బోథ్ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ రాష్ట్ర అబ్జర్వర్ రాథోడ్ బాపురావ్

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 21(లోకల్ గైడ్) : గత తొమ్మిది సంవత్సరాలు బోథ్ ఎమ్మెల్యేగా పనిచేసిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేసిన అభివృ ద్ధితోనే ఇటీవల టిఆర్ఎస్ గ్రేట్ అబ్జర్వర్ గా ఎన్నికై టిఆర్ఎస్లో చేరిన సంద ర్భంగా పలు గ్రామాల క్యాడర్ నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్లో చేరు తున్నారు. వరుసగా గత నెల రోజుల నుండి బోథ్ నియోజక వర్గంలోని బోథ్ , ఇచ్చోడ, తలమడుగు, తాంసి తదితర మండలాల నుండి మహిళలు, కార్యకర్త లు భారీగా చేరి బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మద్దతు పలుకు తున్నారు. తొమ్మిద సంవత్సరాలు నిర్విరామంగా బోథ్ నియోజక వర్గం అన్ని గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అభి వృద్ధి చేస్తూ ఆదర్శంగా నిలిచారు. ఆయ న పాత క్యాడర్ చెక్కు చెదరకుండా మళ్లీ తనవైపు తిప్పుకునేందుకు బోధ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగం గానే బోథ్ నియోజక వర్గం లోని ఇచ్చోడ, నేరడిగొండ మండలాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు రాథోడ్ బాపు రావ్ సమక్షంలో టిఆడ్ఎస్ లో చేరి తమ సంఘీభావం ప్రకటించారు. గతంలో తె లంగాణ సాధన కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణె ధ్యేయంగా గతంలోకెసీఆర్ ప్రభుత్వం బి ఆర్ఎస్లో చేరి రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలుపొంది బోథ్ నియోజక వర్గంలోని గిరిజన గ్రామాలు, గిరిజన తండాలు మంచినీటి సమస్య, సాగునీటి సమస్య, సీసీరోడ్లు, బిటి రోడ్లు, గ్రామ పంచాయతీ బిల్డింగ్లు, అంగన్వాడీ బిల్డింగ్లు, పాఠశాల భవనాల నిర్మాణాలు, చెరువులు, కుంటలు ఇలా ఒకటి కాదు రెండు కాదు కోట్లాది రూపాయల నిధులతో బోథ్ నియోజక వర్గ గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ యన చేసిన అభివృద్ధి పనులతోనే రోజురోజుకు ఆయన సమక్షంలో మహిళలు, మద్దతు దారులు పెద్దసంఖ్యలో టీఆర్ఎ స్లో చేరి రాథోడ్ బాపురావ్కు జేజేలు పలుకుతున్నారు. మళ్లీ ఎమ్మెల్యేగా గెలి పిస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బాపురావన్ను గెలిపిస్తామని శపథం చేస్తూ రాథోడ్ బాపురావ్ సమక్షంలోపా ర్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరు తున్నారు. తాను తనకు టికెట్రకున్న ప్పటికి అధైర్యపడకుండా మళ్లీ ప్రజల్లో తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. టిఆర్ఎస్ స్ట్రే ట్ అబ్జర్వర్గా ఉన్న రాథోడ్ బాపురావ్ ప్ర జల సమస్యలపై నిరంతరంగా కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తూ గ్రామాస్థాయిలో పార్టీ అభివద్దె ధ్యేయంగా తిరుగుతూ ముందుకు పోతున్నా రు. బోథ్ నియోజక వర్గంలో టిఆర్ఎస్ రోజురోజుకు పార్టీ పా అభివృద్ధి చెందడంతో టిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపినట్లవుతుంది. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ తొమ్మిదేళ్లు వెనుబడిన బోథ్ నియోజక వర్గాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిచారు. అ దేవిధంగా కుప్టి ప్రాజెక్టు మంజూరు కో సం కెసీఆర్ ఎన్నోసార్లు విన్నవించారు. దీని అనుగుణంగానే అప్పుడే కుపి ప్రా జెక్టుకు మంజూరు చేయాలని విన్నవిం చారు. అదేతరహాలోనే మళ్లీ ప్రస్తుతంకు పి ప్రాజెక్టు తెరపైకి వస్తున్నట్లుతెలుస్తుం ది. ఏది ఏమైనప్పటికి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ గ్రామాల్లో తిరుగు తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో బాపురావ్ మద్దతుదారుల్లో టిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపినట్ల వుతుంది. ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎ న్నికల కోసం ఇప్పటి నుండే పకడ్బం దీగా రాథోడ్ బాపురావ్ తమ ప్రచారం చే స్తూ ప్రజల మన్ననలు కూడగట్టుకునేం దుకు కృషి చేస్తూ ముందుకు

# ,జాబితాలో ఓటుంది.. అనామలీస్లో చోటుంది

అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ముసాయిదా విడుదలై నాలుగు రోజులు అవుతున్నా ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం కాకపోవడం గందరగోళానికి దారితీస్తోంది. జిల్లాలో ఏకంగా 1,50,562 మందిని అనుమానిత(అనామలీస్), మ్యాపింగ్కాని ఓటర్ల జాబితాలో చేర్చారు. ముసాయిదా జాబితాలో వీరిని ప్రత్యేకంగా గుర్తించకుండా సాధారణ ఓటర్ల మాదిరి పేర్లను ప్రచురించారు. ఫలితంగా ఎవరికి నోటీసు వస్తుందో ఎవరికి రాదో తెలియని అయోమయం నెలకొంది.ఆదిలాబాద్ పట్టణం డైట్ కళాశాలలోని 266, 267, 2 పోలింగ్ కేంద్రాలు ఇవి. సర్ ప్రక్రియకు ముందు వీటి నంబర్లు 263, 264, 265 ఉండగా.. ఇప్పుడు నంబర్ల మార్పుతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. కలెక్టర్ రాజర్షిషా ఇక్కడి సముదాయంలోనే ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ బీఎల్ ఓలు తప్పా ఓటర్లు రాక కేంద్రాలు వెలవెలబోతున్నాయి.సర్ ప్రక్రియకు ముందు జిల్లాలో 4,66,784మంది ఓటర్లు ఉండగా.. ముసాయిదా జాబితాలో 4,03,625 మందికి చోటు దక్కింది. ఏకంగా 63,159 మందిని తొలగించారు.ఇప్పుడున్న ఓటర్లలో 1,32,833 మందిని అనుమానిత, 17,729 మంది మ్యాపింగ్కాని వారిగా గుర్తించి బీఎల్ఏ ల ద్వారా నోటీసులు అందించాల్సి ఉండగా.. నోటీసులు ఇవ్వకపోయినా ఆ ఓట్లు తుది జాబితాలో కనిపించవనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.బేల మండలం పార్డి-బి, దహేగాం, బేలలో ఇచ్చోడ మండలం అడెగాం-కె, బోథ్ మండలం న్యాకరత్వాడలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పడ్డాయి.జిల్లాలో 595 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. ఇప్పుడు 600కు చేరింది. వీటి పెరుగుదలతో పోలింగ్ కేంద్రాల నంబర్లలో మార్పు జరగడం ప్రధానంగా ఆదిలాబాద్ పట్టణ ఓటర్లను తికమక పెడుతోంది. అధికారిక వెబ్సైటులో పాత నంబరుతో వెతికితే పేరు కనిపించక ఇబ్బందులకు గురవుతున్నారు.నోటీసులు ఓటర్లకు చేరడంలో బీఎల్ఓ, బీఎల్ఏల పాత్ర కీలకం కానుంది. ఈ విషయమై కలెక్టర్ రాజకీయ పార్టీలతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇంటర్ విద్య...... కంప్యూటర్ బోధన

గరి ఖర్చుల కోసం నిధులు



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు:ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు కంప్యూటర్ బోధనను చేరువ చేసేందుకు భారత ప్రభుత్వం, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్యా- అక్షరాస్యత చర్యలు తీసుకుంది. అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రశిక్షా కింద మంజూరు చేసింది. ఇప్పటికే తెర పద్ధతిన పాఠాలు బోధించేందుకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్పీ)లను సమకూర్చిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర మాధ్యమిక విద్యాశాఖ ఉన్నతాధికారులు మార్గనిర్దేశం చేశారు. ప్రయోగాలకు అవసరమైన సామగ్రి, రసాయనాలు తదితర వాటి కోసం విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు మంజూరు చేసింది. ఇలా పలు సంస్కరణలు తీసుకురావడంతో ప్రవేశాల సంఖ్య గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుతం పెరుగుతున్నాయి.

## రూ.25 లక్షల చొప్పున..

ప్రస్తుత పోటీ ప్రపంచంలో కృత్రిమ మేధా (ఏఐ) బోధన విద్యార్థులకు అత్యంత కీలకంగా మారింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు కంప్యూటర్ పాఠాలు చేరువ చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం ఒక్కో కళాశాలకు ప్రత్యేకంగా కంప్యూటర్ గది, కంప్యూటర్లు, కూర్చొనేందుకు వీలుగా కుర్చీలు, బల్లాలు వంటి వాటిని అందుబాటులోకి తీసుకురావాలని మార్గనిర్దేశం చేసింది. వీటి కోసం ఒక్కో కాలేజీకి రూ.25 లక్షల చొప్పున కేటాయించడంతోపాటు పరిపాలన ఆమోదం పూర్తైంది.రాష్ట్ర వ్యాప్తంగా 80 సర్కారు కళాశాలలను ఎంపిక చేయగా.. ఉమ్మడి జిల్లాలో మంచిర్యాల మినహా మిగతా మూడు జిల్లాల్లోని కాలేజీలకు కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులు ఇటీవల జారీ చేశారు. ఇందులో ఆదిలాబాద్లో బోథ్, బేల, ఉట్నూరు, ఆదిలాబాద్ బాలురు, కుమురం భీం ఆసిఫాబాద్లో.. జైనూర్, కాగజ్నగర్, రెబ్బెన, నిర్మల్లో.. భైంసా, నిర్మల్లోని బాలికలు,బాలురు, ఖానాపూర్, ముథోల్, మామడ కళాశాలలున్నాయి.ప్రభుత్వ కళాశాలల్లో చదివే పిల్లలు పేద, మధ్యతరగతికి చెందినవారే చాలా మంది ఉంటారు. అలాంటి వారు బయట శిక్షణ కేంద్రాల్లో రూ. వేలల్లో ఫీజులు చెల్లించి నేర్చుకోవాలంటే ఆర్థికంగా భారమయ్యేది. అలాంటి ఇబ్బందులను దూరం చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయంతో ఎంతో మేలు జరగనుందని పలువురు ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై 'లోకల్ గైడ్' నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి జె. పరశురాంను సంప్రదించగా.. ఇటీవల రాష్ట్ర ఉన్నతాధికారులు కంప్యూటర్ బోధన కోసం జిల్లాలో ఆరు కళాశాలలను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ నిర్ణయంతో విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయనుందని పేర్కొన్నారు.

# నూతన మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,వేం నరేందర్ రెడ్డిని సన్మానించారు.



లోకల్ గైడ్ ఆగస్ట్ 21 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా - వేం నరేందర్ రెడ్డిను కలిసిన నూతన మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,ఎదళ్ల యాదవరెడ్డి,బైరు అశోక్ గౌడ్...- అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా...కేసముద్రం మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం, నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చిలువేరు సమ్మయ్య గౌడ్,ఎదళ్ల యాదవరెడ్డి, బైరు అశోక్ గౌడ్ లు రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అందుకున్నారు. ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వేం మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసి మానుకోట గడ్డను కాంగ్రెస్ అడ్డగా మార్చాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట జిల్లాకు వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. వాటిని ప్రజలకు వివరించాలని సంక్షేమ పథకాలను తెలియపరచాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించవద్దని అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఎవరైనా పార్టీని బలహీనపరచడానికి కుట్రలు పన్నిన తనకు తెలియపరచాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎమ్మెల్యే,ఎంపీ, భూక్య ఉమా, భరత్ చందర్ రెడ్డి ల సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు నడవాలన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని మానుకోటలో ఇతర ఏ పార్టీలు కూడా అందుకోలేనంత కార్యకర్తల బలంతో ఎదగాలన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు అయిన కేసముద్రం మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను, ఇనుగుర్తి మండల అధ్యక్షులు బైరు అశోక గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు ఏదళ్ల యాదవరెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు వేం నరేందర్ రెడ్డిని సన్మానించారు.చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తానని చిలువేరు సమ్మె గౌడ్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగించినందుకు ఎంపీ వేం నరేందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, స్థానిక ఎంపీ బలరాం నాయక్ కు ఎమ్మెల్యే మురళి నాయక్ కు, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా కు, భరత్ చందర్ రెడ్డి కి,చైర్మన్ గంట సంజీవరెడ్డికి,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తన పై బాధ్యతను మరింత పెంచిందని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యత లక్ష్యంగా పని చేస్తానని ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు.అలాగే మరో పది రోజులలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.పాత అధ్యక్ష కార్యదర్శులు అందరు కలిసిరావాలని పిలుపునిచ్చారు.మండలంలో అభివృద్ధి ఎంత నాణ్యతగా జరుగుతుందో అలాగే వేం నరేందర్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ గా జరగబోయే ఎన్నికలలో సత్తాచాటి ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు.

# కాటమయ్య రక్ష కవచం పంపిణీ.



లోకల్ గైడ్ తెలంగాణ . ఆగస్టు 21. మునుగోడు. గుట్ట కింది అన్నారం గ్రామంలో సర్పంచ్ ఎమ్. మల్లికార్జున్ రెడ్డి. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కవచం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, గీత కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న రక్షణ పరికరాలను సంఘంలోని ప్రతి సభ్యుడికి అందించాలని కోరారు. గీత కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించేలా సేఫ్టీ పరికరాలు, రక్షణ కవచాలు ప్రతి కల్లుగీత కార్మికులకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడువేముల సత్తయ్య రమేష్, వెంకన్న, శంకర్, శివరాం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# మీ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటిది

ప్రత్యేక నూతన ఓటరు ముసాయిదాలో మీ పేరు ఉందా లేదా ఒక్కసారి సరిచేసుకోండి

కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ 21 కొందుర్గ్..ఇటీవల తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సమగ్ర ఓటరు ప్రత్యేక పరిశీలన.. సర్.. పూర్తి అయినందున భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు మ ముసాయిదాను విడుదల చేసింది ఈ ఓటరు ముసాయిదా మీ గ్రామ బూత్ లెవెల్ అధికారి దగ్గర మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి దగ్గర మీ గ్రామపంచాయతీ కార్యాయం లో ప్రచురితం చేసి ఉన్నారు కాబట్టి మీరు మీ ఓటరు జాబితాలో నమోదై ఉన్నారా అలాగే మీ కుటుంబ సభ్యులు మీ బంధు మిత్రుల పేర్లు నమోదు అయ్యాయా లేదా ఒకవేళ మీ పేర్లు నమోదు కాకుంటే మీకు అర్హత ఉంటే ఓటరు నమోదు దరఖాస్తు ఫారం 6 ద్వారా మీరు వెంటనే మీ ఆధార్ కార్డు జతచేసి మీ బి ఎల్ ఓ కు నేడే సమర్పించండి ఓటరుగా నమోదు కాండీ మీ ఓటుమీ హక్కు అని కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి మండల ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు..

# రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం.

- నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి.

- తాండూర్ ప్రైవేట్ టీచర్స్ ఫోరం




లోకల్ గైడ్/తాండూర్: నల్గొండ జిల్లాలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తాండూర్ ప్రైవేట్ టీచర్స్ ఫోరం అన్నారు. శుక్రవారం(టీపిటీఎఫ్) వికారాబాద్ జిల్లా, తాండూర్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద సంతాప సభ నిర్వహించారు. ఈ క్రమంలో రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రూపారెడ్డి హత్య అత్యంత బాధాకరమైన ఘటన అని, దీనిపై ఉపాధ్యాయ సమాజం తీవ్రంగా కలత చెందిందన్నారు. నిందితులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, విద్యాసంస్థల సిబ్బందికి ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంతో పాటు డ్రగ్స్, గంజాయి, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రూపారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రాజ్‌కుమార్, సోమశంకర్, పరియాద రామకృష్ణ, మోహన్ కృష్ణ గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, అశోక్, శివకుమార్, కీర్తి శర్మతో పాటు పలువురు టీపిటీఎఫ్ ఉపాధ్యాయులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే.

గ్రామాల అభివృద్ధికి అనేక సంస్కరణలు.

రాజీవ్ గాంధీది త్యాగాల కుటుంబం.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన ఏకైక లక్ష్యం.

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి.

పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నవభారత నిర్మాత, యువ సాధికారతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగానికి ఆనాడే పునాదులు వేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికాడని అన్నారు. గ్రామాల అభివృద్ధి,పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాడని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, చిరస్మరణీయమని అన్నారు.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని, ఆయనది త్యాగాల కుటుంబమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని,ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర నిర్వహించారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని మతాలను, కులాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాలు,మతాల పేరుతో ఓట్లు అడుగుతూ మతోన్మాదిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందన్నారు.నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూచిన్న వయసులోనే దేశానికి నాయకత్వం వహించి దేశ అభివృద్ధి కోసం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనం కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పీటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ శంకర్ ,అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, రేగట్టే లింగస్వామి గౌడ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,కత్తుల కోటి, పాదం అనిల్, సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కె.వి.ఆర్ సతీష్, వంగాల అనిల్ రెడ్డి,కంచర్ల ఆనంద్ రెడ్డి, ముజ్జు, సిద్ధార్థతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# సీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి.

**నల్లగొండ జిల్లా కోర్టు మందు ఐలు ఆధ్వర్యంలో నిరసన.**

**ఆలిండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య.**

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుస రిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు మందు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్ గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని తెలిపారు. బీసీఐ అధికారిక పదవి, లెటర్హెడ్ను రాజకీయ ప్రకటనలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేయడం పూర్తిగా ఏకపక్షమైన,చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు మొత్తం బ్యాచ్ను శిక్షించడం రాజ్యాంగ విలువలకు, న్యాయవాదుల చట్టం-1961 నిబంధనలకు విరుద్ధమన్నారు.అనంతరం ఆదేశాల ను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పినప్పటికీ, విద్యార్థుల వృత్తిపరమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి చైర్మన్ తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికారస్థానాల్లో నియమించడం, ఎన్నికల ఫలితాల తర్వాత సభ్యుల సంఖ్యను పెంచి ఓడిపోయిన అభ్యర్థులను కౌన్సిళ్లలో కి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. న్యాయవిద్య ప్రమాణాలు, న్యాయ కళాశాలల తనిఖీలు, అనుమతులు, విరాళాల సేకరణకు సంబంధించి వస్తున్న తీవ్రమైన ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీఐ ప్రజాస్వామిక, స్వతంత్ర, చట్టబద్ధ స్వభావాన్ని పరిరక్షించేందుకు, మనన్ కుమార్ మిశ్రా రాజకీయ పక్షపాత-అప్రజాస్వామిక వ్యవహారశైలికి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోల్పోయిన గౌరవం, విశ్వసనీయత, ప్రజాస్వామిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మచారి జిల్లా నాయకులు డి నర్సాజి, భీమగాని గణేష్, ఎన్ రాములు, పి శేఖర్, దుర్గాప్రసాద్, మురళీకృష్ణ, నాగరాజు, స్వామినాథ్, సతీష్, నితీష్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

# పోమాల్ పల్లి గ్రామంలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై స్థానిక సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తమ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిల్ల వెంకటేష్,భైర్కాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్,మాజీ సర్పంచులు,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,గోపాల్ నాయక్,క్రిష్ణయ్య ,మాజీ ఎంపిటిసి కోటేశ్వర్,ఉపసర్పంచులు యారం రామ్ రెడ్డి,సహదేవ్,నరేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు సుదర్శన్ గుప్త,నాయకులు బద్రు నాయుక్,తుకారాం,సత్యనారాయణ, మురళి,అశోక్,జగన్ రెడ్డి,క్రిష్ణ,యాదగిరి సాయిరాం,సత్యనారాయణ,వేములనర్వ మల్లేష్,శేఖర్,మల్లేష్,శశి, చింటు,పోమాల్ పల్లి వార్డు సభ్యులు అనిత కృష్ణయ్య, జంగయ్య,రాములమ్మ బాలయ్య,రాఘవేందర్,వరలక్ష్మిరోషయ్య,దాసరి యాదమ్మనరసింహులు,గ్రామస్తులు బండ క్రిష్ణ యాదవ్,యాదయ్య మీసాల జగన్ శ్రీకాంత్,మల్లేష్,మరియు మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలి

**జి ఓ 97ను తక్షణమే రద్దు చేయాలి**

**బీఆర్ఎస్వీ తాలూకా అధ్యక్షులు శీలం శ్రీకాంత్**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సూచన మేరకు షాద్‌నగర్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**




( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఒ .97 ద్వారా రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చే చర్యలను నిరసిస్తూ, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సూచన మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తూ, డిప్లొమా అనంతరం ఉద్యోగ అవకాశాలతో పాటు ఈసెట్ బీటెక్ లో లేటరల్ ఎంట్రీకి అవకాశం కల్పిస్తోందన్నారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల డిప్లొమా గుర్తింపు, ఈసెట్ ఎంట్రీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో అర్హత, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, పరీక్షా విధానం, సీట్లు, అధ్యాపకులు, మౌలిక వసతుల విషయంలో విద్యార్థుల్లో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి కీలక నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోకుండా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు జీ ఓ 97ను తక్షణమే రద్దు చేసి, పాలిటెక్నిక్ కళాశాలలను ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థలోనే యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోని శేఖర్, ఉప సర్పంచ్ ధీమ గణేష్, బీఆర్ఎస్వి నాయకులు తుప్పుడు నరసింహా, వడ్డె మహేష్, సంజు నాయక్, ప్రవీణ్, సత్యం, సతీష్, సాయితేజ, తేజ, శివ నాయక్, నవీన్, ఉదయ్, నగేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# జిఎంపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : కొండే శ్రీశైలం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ ఆగస్టు 21, (లోకల్ గైడ్):తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ 30 సంవత్సరాల సంబరాలలో భాగంగా రాష్ట్ర నాలుగవ మహాసభలు ఆగస్టు 22, 23, 24 వ తేదీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్ల లో నిర్వహిస్తున్నామనీ ప్రతి గ్రామం నుండి గొర్రెల మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జి ఎం పి ఎస్ మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి కొండె శ్రీశైలం పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 సంవత్సరంలో సంఘం ఏర్పడిందనీ గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించామనీ తుమ్మ చెట్లపై గొర్ల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో కల్పించడం జరిగిందనీ, మేత భూములు కేటాయించాలని 559 జీవోను , జీవాలకు నట్టల మందులు, వ్యాక్సిన్ లు ఇవ్వడం లో జి ఎం పి ఎస్ విశేష కృషి చేసింద నీ అన్నారు.50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరికి 5 000 పింఛను, గ్రామాలలో స్థలాలు, పక్కా భవనాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆమనగల్లు లో ఘనంగా సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలు

**శ్రావణ శుక్రవారం సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 21: శ్రావణమాసంలోని పవిత్రమైన శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి మందిరంలో సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సుమారు 50కిపైగా వ్రతాలు నిర్వహించగా, స్థానిక మహిళలు, సత్యసాయి భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.హిందూ సంప్రదాయంలో శ్రావణమాసాని కి ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా శ్రావణ శుక్రవారం రోజున శ్రీ వరలక్ష్మీ దేవి ని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. కుటుంబ శ్రేయస్సు, సంతాన సౌభాగ్యం, ఇంటిల్లిపాదీ సుఖసంతోషాల కోసం మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.ఈ సందర్భంగా సత్యసాయి మందిరాన్ని పుష్పాలు, తోరణాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి ఆశీస్సులు పొందారు.శ్రీ సత్యసాయి బాబా బోధించిన "ప్రేమించు -- సేవచేయు" అనే సందేశానికి అనుగుణంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా సత్యసాయి సేవా సమితి ప్రాధాన్యత ఇస్తోందని నిర్వాహకులు తెలిపారు. భక్తిలో సేవాభావాన్ని, సేవలో మానవత్వాన్ని పెంపొందించడమే సమితి లక్ష్యమని పేర్కొన్నారు.వ్రత కార్యక్రమం అనంతరం నారాయణ సేవ నిర్వహించి భక్తులకు, పట్టణ ప్రజలకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్, డాక్టర్ దొంతు పుల్లయ్య, గోల్డ్ రాము, గోల్డ్ బ్రహ్మం, నాగిళ్ల లింగం, ఎన్.ఆర్. ప్రభాకర్, రామాచారి, అప్పం తిరుపతయ్య, ఆర్టీఏ శేఖర్, శంకర్, అల్లాజి, పోలిశెట్టి శ్రీనివాస్, ఉప్పు శ్రీశైలం, పోలిశెట్టి నందు, గందె శేఖర్, ఆలేటి నారాయణ, కృష్ణారెడ్డి, గాజుల శ్రీనివాస్, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.మహిళా భక్తుల్లో దొంతు విజయలక్ష్మి, దొంతు సంధ్య, అప్పం అలివేలమ్మ, దొంతు కృష్ణవేణి, శైలజ, అశ్విని, గందె కృష్ణవేణి, కృష్ణవేణి, పోలిశెట్టి సింధు, పోలిశెట్టి ధనలక్ష్మి తదితరులతో పాటు సత్యసాయి భక్తులు, స్థానిక మహిళలు, పట్టణ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజంలో ప్రేమ, ఐక్యత, మానవత్వం, సేవాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నల్లగొండలో జరిగే పి.డీ.ఎస్.యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. సెప్టెంబర్ 1, 2-2026 న నల్గొండలో జరిగే పి.డీ.ఎస్.యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు లు అన్నారు. పి.డీ.ఎస్.యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నల్గొండలోని శ్రామిక భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు లు మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 2026 న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుపుతున్నామని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, టీచర్లు, మేధావులు విద్యారంగ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. ఈ రాష్ట్ర క్లాసులను జి.వెంకటేశ్వర్లు సీనియర్ అడ్వకేట్ ప్రారంభిస్తారని, పి.డీ.ఎస్.యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జార్జి రెడ్డి మిత్రుడు బి ప్రదీప్, సాదినేని వెంకటేశ్వరరావు పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,ప్రొఫెసర్ ఏ వినాయక్ రెడ్డి, అవినా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ఎం శ్రీనివాస్, పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జీడి సారయ్య భారత నాస్తిక సమాజం తదితరులు వివిధ అంశాలపై క్లాసులు బోధిస్తారన్నారు.సమాజం మానవీయ విలువలు పడిపోయి సంక్షోభంలో ఉందన్నారు.విద్యార్థులకు సామాజిక స్పృహ లేకపోవడం వల్ల అశ్లీల సాహిత్యం, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటై ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు.వీటిని కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు.మరోవైపు పాలకుల విద్యారంగ వ్యతిరేక విధానాలతోని విద్య సరుకుగా మారుతుంది అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి నేడు లేదన్నారు. లక్షల రూపాయలు చెల్లిస్తేనే చదువు దొరికే దుస్థితి నేడు నెలకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కార్పొరేటీకరణకు పాల్పడుతుందన్నారు.పేపర్ లీకేజీ అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు విరోచిత పోరాటం వల్లనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు.దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువ లాగా వస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ న్స్ స్కాలర్షిప్ లను విడుదల చేయలేదన్నారు.పాఠశాలల మూసివేతకు గురి చేస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు పోరాడుతుంటే కనీసం స్పందించకుండా పోలీసులను పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు.ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు సామాజిక స్పృహ అందించడానికి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారుఈ విలేకరుల సమావేశంలో పి.డీ.ఎస్.యూ జిల్లా కార్యదర్శి కామల్ల సంజయ్, జిల్లా నాయకులు అంబటి శ్రీనాద్, మోజెష్, చరణ్, గోపి, శశికుమార్, వేణు గోపాల్, నాగరాజు, జితిన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామీ ఆలయా నికి శిఖర గోపురం బహూక రణ




నారాయణపేట ఆగస్టు 21:నారాయణపేట మండ లంశ్రీశ్రీ లోకాయపల్లి లక్ష్మ మ్మ దేవస్థానం పక్కనున్న టువంటి ఆంజనేయస్వామి ఆలయానికి శిఖర గోపు రసాన్ని భక్తుడు వెంకట సాగర్ బహూకరించా రు.శుక్రవారం శ్రావణ మాసం 2వ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆంజనేయస్వామి ఆల యం శిఖరం గోపరాన్ని దేవలయ కమిటీకి అప్పజె ప్పారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ వారిని శాలువాతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి నరసింహు లు, మాజీ ఎంపిటిసి లప్ప అశోక్,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కన్నా జగదీష్, ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాగనూరు లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



నారాయణపేట ఆగస్టు 21:మగనూరు మండల కేంద్రం లో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పంపిణీ చేశారు.ప్రజా పాలనలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామపంచాయతీ సర్పంచ్ దండు జనార్ధమ్మ. ఉప సర్పంచ్ పెద్దింటి రాజు, వార్డు మెంబర్లు,జి పి ఓ రాము గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.రేషన్ షాప్ ఒకటిరెండు షాపులకు సంబంధించి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.

# ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం




నారాయణపేట ఆగస్టు 21:నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపా హత్యను నిరసిస్తూ శుక్రవారం మాగ నూరు మండలంలో ప్రవేట్ పాఠశాలల ట్రస్మా ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ట్రాస్మా నాయకులు మాట్లాడు తూభవిష్యత్తులో ఇలాంటి వి మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండాలని, ప్రైవేట్ పాఠశాలల టీచర్ల భద్రత చట్టం తీసుకురావా లని డిమాండ్ చేశారు.అదేవిధంగా సమాజం ఎటు పోతుందని రేపటి భావి భవిష్యత్తు తరాల విద్యార్థులు చెడు అలవాట్ల కు డ్రగ్స్ మత్తు పానీయాలు గంజాయి లాంటివి సేవిస్తూ విచక్షణ రహితంగా మారుతుండ డం పట్ల ప్రభుత్వం విద్యా ర్థుల తీరుపై మార్పు తీసు కుని రావాలని, తల్లిదం డ్రులు ఇలాంటి అంశాలపై తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. హత్య చేసినటువంటి వారిని తప్పకుండా చట్టరీ త్యా తగు శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి మెమొ రండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా ఉమ్మ డి మండలాల వైస్ ప్రెసిడెం ట్ మధుసూదన్ గౌరవ అధ్యక్షులు ప్రహ్లాద్ ప్రిన్సిపా ల్ వెంకటేష్ కృష్ణయ్య గిరిధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన లోకాయపల్లి లక్ష్మమ్మ దేవాలయం..పులకించిన భక్తులు



నారాయణపేట ఆగస్టు 21: పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా కొండ కొనల మధ్య గల లోకాయ పల్లి లక్ష్మమ్మ దేవాలయం మహి ళలు భక్తులతో తో కిక్కిరిసి పోయింది.అంతకుముందు ఆలయ అర్చకులు



సోమ శేఖరస్వామి మంత్రో చ్చర ణాలతో అమ్మవారికి సుప్ర భాతసేవా మహా అభిషేకం కుంకుమార్చన నూతన వస్త్రాలు సమర్పించి అమ్మ వారికి ఒడి నింపే కార్యక్ర మం మహా అలంకరణ నైవేద్యం మహా మంగళహా రతినిర్వహించారు.సర్వదర్శనంతో భక్తులు పిలకిం చారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం బట్టి ఎంకటమ్మ తిప్పన్న దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించి పెద్దఎత్తున భక్తులకు అన్నప్రసాద విత రణ చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్,ఆలయ అధ్యక్షులు శశికాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి, కోశాధికారి అశోక్ ఉపాధ్యక్షులు కన్నా జగదీష్ ,మాజీ సర్పంచ్ పిల్లి నర్సింహులు,సంతోష్ నామజీ భక్తులు మహిళలు పరిసర ప్రాంత ప్రజలు అధి క సంఖ్య లో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించు కున్నారు.

# రక్త మైసమ్మ దేవాలయంలో అన్నదానం.



లోకల్ గైడ్/తాండూర్.తాండూర్ పట్టణం గంజ్ సమీపంలో గల రక్త మైసమ్మ దేవాలయం వద్ద శు క్రవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన రాఘవేందర్,సోనియా దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రాఘవేందర్ మిత్రబృందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇరువురికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రక్త మైసమ్మ దీవెనలు దంపతులు ఇరువురి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది అన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక కార్యక్రమాలు చేయాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

## మున్నూరు కాపు కుల బంధువులు అందరూ భవన నిర్మాణంలో పాల్పంచుకోవాలి.

భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తాం.

మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ నిర్మాణ భూమి పూజ.

శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని, శాసనమండలి మాజీ చైర్మన్ నీతి విద్యాసాగర్ ,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు కోరారు.శుక్రవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎన్.ఆర్.ఎస్ గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు శ్రీ నేతి రఘుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ , మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని తెలియజేశారు నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు అందరూ ఈ భవన నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం కల్పిస్తామని అన్నారు .తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ హోదాలో ఉన్న రాజకీయ నాయకుల నుండి ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి తోకల వెంకటకృష్ణ కోశాధికారి నేతి ఉమామహేశ్వర్, గౌరవ అధ్యక్షులు కాటం సునీల్ ఉపాధ్యక్షులు మేకల వెంకన్న, సహాయ కార్యదర్శి రామగిరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్ లాల్, టీ ఎం జె కె ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తూడి జనార్దన్ పటేల్ ,నాగులంచ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు వాసుదేవుల వెంకట నరసయ్య ,శేషనాల రఘువీర్ వొలి సమీర్ కుమార్, గాలి వెంకటేశ్వరరావు, వైద్యం వెంకటేశ్వర్లు కేసిడి వెంకట నరసయ్య, నాగులపల్లి శ్యాంసుందర్, జువాజీ ఇంద్రయ్య,కంచి సత్యనారాయణ, పందిరి వేణు,వీడియో జర్నలిస్ట్ చేపూరి రవి,సంఘం నాయకులు పందిరి వెంకటేశ్వర మూర్తి ,సుధాకర్ ,వసంతరావు ,పంతులు శ్రీనివాస్, ప్రవీణ్, పజ్జూరి గిరి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రూ.2,800 కోట్ల నిధుల విడుదలకు చర్యలు



సిద్దిపేట, ఆగస్టు 21(లోకల్ గైడ్): నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పెండింగ్ భూసేకరణ కోసం రూ.2,800 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, నీటిపారుదల శాఖ ఎస్ఈ, డీఈ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలక్ష్మి కాటన్ మిల్ అధ్యక్షుడు నారాయణకు ఘన సన్మానం



-- లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 21రంగారెడ్డి జిల్లాఆమనగల్లు: సూర్య లక్ష్మి కాటన్ మిల్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన నారాయణ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై నారాయణను ఘనంగా సన్మానించారు. సూర్య లక్ష్మి కాటన్ మిల్ లో నారాయణ అధ్యక్షతన గతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు.నారాయణ మిల్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికులు, యాజమాన్యం మధ్య సమన్వయంతో పనిచేశారని, సంస్థ అభివృద్ధిలో ఆయన పాత్ర అభినందనీయమని తల్లోజు ఆచారి పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం నారాయణ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీఎంఎస్ కార్మిక సంఘం నాయకులు, సూర్యలక్ష్మి కాటన్ మిల్ అధికారులు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొని నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు సన్మానం

భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ న్యూస్)లి:ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రతిబింబించే చిత్రాలను సంగ్రహించే సృష్టికర్తలు ఫోటోగ్రాఫర్లని అన్నారు. వందల భావాలను ఒక చిత్రంలో పలికించవచ్చునని, ఆ శిల్పులు ఫోటోగ్రాఫర్ లేనని డాక్టర్ అశోక్ పేర్కొన్నారు.వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ .రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించి న సందర్భంగా గత 20ఏళ్లుగా ఫోటోగ్రఫీ మీదనే జీవన ఉపాధి గడుపుతూఉన్న సీనియర్ ఫోటోగ్రాఫర్ మల్లిపెద్ది రాము,హిందూ జాతీయ పత్రిక ఫోటోగ్రాఫర్ మురళి, ప్రభుత్వ జిల్లా పౌర సంబంధాల శాఖ ఫోటోగ్రాఫర్ తాళ్లపల్లి అశోక్ లు వేల ఫోటోలు వివిధ ఆకృతులలో తీసి ప్రజలకు అందజేయడంలో దిట్టలు. ట్రస్ట్ చే వీరిని శాలువాతో, బొకేతో ,ఘనంగా సన్మానించడం జరిగినది. భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఫోటో అనేది సంతోషాన్ని, మనసులోని ఉత్తేజాన్ని తెలియజేస్తూ భావితరాల వారికి అందించడం జరుగుతుంది అన్నారు. అసలు శాశ్వత ఫోటోను కనుగొన్న మహనీయుడు 1826 లో జోసెఫ్ నీ పో సోర్స్ అనే వ్యక్తి మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందాడు. వీరి ద్వారానే ఫోటోగ్రాఫర్ అనేది శాశ్వతంగా ప్రపంచం మొత్తం విస్తరించి చేయబడింది. పద్మ బ్రాహ్మణ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనగా కాంతిని ఉపయోగించి బంధించేదే కళ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో గుల్లపల్లి విద్యాసాగర్, విశ్రాంత ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ కొండ నరహరి,పద్మ బ్రాహ్మణ సంఘం నాయకులు బింగి రమేష్, బి కే రమేష్, ప్రముఖ సామాజికవేత్త పిట్ట రాజేంద్రప్రసాద్, సంగిశెట్టి రఘుపతి, తవటం కృష్ణ , గోనె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణలో రైతులతో సమన్వయం చేసుకోవాలి : కలెక్టర్ అంకిత్

వారం రోజుల్లోగా భూ సర్వే పూర్తి చేయాలి



లక్ష్మీదేవిపల్లి : లోకల్ గైడ్ న్యూస్ :సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం, కారుకొండ రెవెన్యూ గ్రామాల పరిధిలో జరుగుతున్న భూ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్.. భూముల వివరాలు, సర్వే పురోగతి, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ప్రతిపాదిత అలైన్‌మెంట్ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హేమచంద్రపురం, కారుకొండ గ్రామాల పరిధిలో సుమారు 191.25 ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉండగా, సుమారు 7.50 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు సుమారు 6 ఎకరాల మేర భూ సర్వే పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించిన సర్వేను వేగవంతంగా పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రతిపాదిత కాలువ అలైన్‌మెంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సర్వే పనులను ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులను నిరంతరం కొనసాగించాలని, వారం రోజుల్లోగా మొత్తం భూ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సర్వే పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భూముల హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. రైతులకు సర్వేకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రైతులతో కలెక్టర్ మాట్లాడి భూ సర్వే ప్రక్రియకు సహకరించాలని కోరారు. అధికారులు నిర్వహించే సర్వే సమయంలో అవసరమైన సమాచారం అందిస్తూ ప్రాజెక్టు పనులు సజావుగా ముందుకు సాగేలా సహకరించాలని సూచించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు భూసేకరణ, భూ సర్వే కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, సర్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల గౌరవం -- సమాజ ప్రగతికి ప్రతీక - ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాది



లోకల్ గైడ్ తెలంగాణ సిరిసిల్ల , వృద్ధుల పట్ల గౌరవం -- సమాజ ప్రగతికి ప్రతీక అని పేర్కొంటూ, వృద్ధులను భారంగా కాకుండా సమాజానికి విలువైన మార్గదర్శకులుగా చూడాలని లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాది శ్రీ.ఆడెపు వేణు గారు అన్నారు.శుక్రవారం రగుడులోని రంగినేని ట్రస్టులో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.బి.పుష్పలత గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఇూూూ శ్రీ. పి.లక్ష్మణాచారి గారి సమన్వయంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. వృద్ధుల హక్కుల



పరిరక్షణకు 2007 వంటి చట్టపరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయని, తమ హక్కులకు భంగం కలిగినప్పుడు సంబంధిత అధికారులను లేదా న్యాయ సేవా సంస్థలను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ట్రస్టులోని వృద్ధులకు న్యాయ సేవాధికర సంస్థ తరపున పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, బూర మధుసూదన్, రంగినేని ట్రస్టు ప్రిన్సిపల్ వెంకట్రావు, ట్రస్టు ఇంచార్జి తిరుమల్ రెడ్డి, హెడ్ మాస్టర్ వీఎ. అంకుస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండ్ లింగంపల్లి మధుసూదన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ నియామకాలు వెంటనే చేపట్టాలి.రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ సెక్షన్లకు ఇన్స్ ట్రక్టర్, ఆయాలను నియమించడంలో జాప్యాన్ని నిరసిస్తూ ఆ సంఘం ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యా బోధన ప్రారంభించింది. కానీ మన జిల్లాలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయాల నియామకం కు నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలు గడిచినప్పటికీ నేటికీ నియామక ప్రక్రియ పూర్తి చేయకపోవడం వలన ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల విద్యాబోధన తీవ్రం గా ప్రభావితం అవుతుందని, ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారం పడి ఆ పాఠశాల విద్యార్థుల విద్యా బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు నమ్మకం కోల్పోయి తమ పిల్లల్ని తిరిగి ప్రైవేట్ పాఠశాల వైపు వెళ్తున్నారని, దీని వలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడి ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ప్రక్రియ ఆగిపోయిందని అనడంలో అర్థం లేదని, అధికారులు చట్టానికి లోబడి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి మాట్లాడుతూ వెంటనే తగు చర్యలు తీసుకొని నల్లగొండ జిల్లాలో 124 ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోధనకు ఇన్స్ట్రక్టర్ ఆయాలను నియామక ప్రక్రియను పూర్తి చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాలు టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ చేపడుతుందని అన్నారు. నిరసన అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలలో మరియు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కోశాధికారి వడ్డ్య రాజు, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, గేర నరసింహ, మోర్తాల శ్రీనివాసరెడ్డి, మురళయ్య, నలపరాజు వెంకన్న, ఏ చిన్న వెంకన్న, కొమరాజు సైదులు, ఆడిట్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నర్రా సరళ, భాను ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, రాగి రాకేష్, సి. హెచ్.రవీందర్, దాసరి ప్రభాకర్, పద్మ, రమణమ్మ, సూర్య కళ, సంధ్య, రమణ, నాగయ్య మరియు వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు, సెలక్షన్ లిస్ట్ లో మెరిట్ లో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైనా వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలి

--- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలి.

--- భూసేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి.

--- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 21:అస్వస్థతతో ఆసుపత్రుల కు వచ్చే వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పని సరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలో కలెక్టర్ పర్యటించి ఆరోగ్య సిబ్బంది ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న పార్కులను గుర్తిం చి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు .వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు



తీసుకోవాలన్నారు.కాలనీలో పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.జ్వరం వంటి లక్షణాలు ఎవరికైనా ఉన్నట్లు గుర్తిస్తే వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా నిల్వ నీటిని తొలగించడం, పారిశుధ్య చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

### --- రాంనగర్ కాలనీ పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి.

### --- కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశరాం ...

రామ్‌నగర్( 13 వార్డు) కాలనీ పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ పరుశరాం జిల్లా కలెక్టర్ ను కోరారు. అందుకు కలెక్టర్ స్పందించి పార్క్ లో అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫైల్ పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పట్టణంలో నిరుపయోగంగా ఉండి అభివృద్ధి నోచుకోని పార్కులను గుర్తించి నివేదిక సమర్పించాలని కమిషనర్ కు ఆదేశించారు. తద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కులను అభివృద్ధి చేయాలన్నారు. --- కేడీఆర్ బస్తీ దవఖాన పరిశీలన.. అనంతరం కేడీఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానాను కలెక్టర్ సందర్శించి ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా పాము కాటు, కుక్క కాటు బాధితులకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి అవసరాన్ని బట్టి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బస్తీ దవాఖానాలో మందుల నిల్వలు, వైద్య సేవలు, రోగుల వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. --- భూసేకరణ, పరిహారం చెల్లింపు చర్య వేగవంతంగా పూర్తి చేయాలి... జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ. 2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. --- కలెక్టర్ మాట్లాడుతూ... వనపర్తి జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, నీటి పారుదల డిప్యూటీ సీ ఈ వెంకట్ రెడ్డి, ఎస్ ఈ చంద్ర శేఖర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, స్థానిక కౌన్సిలర్ పరుశురాం, ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలోని రాంనగర్ కాలనీలో పారిశుధ్య పనులు పరిశీలించిన కలెక్టర్...--- భూ సేకరణ ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, మిగతా అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రాజెక్టుల పనులకు ఆటంకం లేకుండా చర్యలు --- పరిహారం, పునరావాస ప్రక్రియలను సత్వరం పూర్తి చేయాలి



కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసం తదితర అంశాలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని వెల్లడించారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలి : వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. రైతులకు చెల్లించాల్సిన పరిహారం, పునరావాసానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ, పరిహారం, పునరావాస ప్రక్రియలను పూర్తి చేయడం ద్వారా కొత్త ఆయకట్టు సృష్టించేందుకు అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, భూసేకరణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ ట్రస్మా ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో శుక్రవారం భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రూపా రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంఘీభావాన్ని తెలియజేశారు. వేలాది మంది పాల్గొనడంతో ర్యాలీకి భారీ స్పందన లభించింది.విద్యాసంస్థల్లో పనిచేసే ప్రతి ఒక్కరి భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలలో పనిచేస్తున్న యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూపా రెడ్డి హత్య అత్యంత బాధాకరమైన ఘటన అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ,విద్యారంగంలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయురాలిపై జరిగిన ఈ దారుణం సమాజం మొత్తాన్ని కలచివేసిందన్నారు.రూపా రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యాసంస్థల్లో పనిచేసే ప్రతి ఒక్కరికీ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు. ట్రస్మా రాష్ట్ర నాయకులు కొలనుపాక రవికుమార్ మాట్లాడుతూ, రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగే వరకు విద్యా సమాజం అండగా ఉంటుందని అన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం, పోలీస్ శాఖలు వేగంగా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకులు ముక్కముల రామ్మోహన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,అలాంటి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.రూపా రెడ్డి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ట్రస్మా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఘటనపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగే వరకు విద్యా రంగం తరఫున తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ట్రస్మా నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ నింబారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సంఘీభావ ర్యాలీలో పాల్గొని తమ ఐక్యతను చాటారని తెలిపారు. రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.వివిధ పాఠశాలల యాజమాన్యాల భాగస్వామ్యం అయ్యారు.ఈ సంఘీభావ ర్యాలీలో నల్లగొండ పట్టణం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారంతా "రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలి -- నిందితులను కఠినంగా శిక్షించాలి" అంటూ నినాదాలు చేస్తూ తమ సంఘీభావాన్ని తెలిపారు.విద్యా రంగానికి చెందిన ప్రతి ఒక్కరి భద్రత, గౌరవం, హక్కుల కోసం ఐక్యంగా నిలబడతామని టస్మా నాయకులు స్పష్టం చేశారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




నారాయణపేట ఆగస్టు 21:దివంగత కాంగ్రెస్ నేత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించు కొని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఎ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో లయన్ కుంభం శివకుమార్ రెడ్డి, లయన్ డాక్టర్ హరి నారాయణ బట్టడ్ ,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్, లయన్ మోహన్ కుమార్ కోన, సెక్రటరీ, లయన్ రాజేష్ పోలేపల్లి, సీనియర్ లయన్స్ సభ్యులు లయన్ జనార్దన్, లయన్ సాయినాథ్, అలాగే వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఇన్‌చార్జ్ ,కోచ్ ఎస్. చక్రవర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారియర్స్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థి ని, విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు.

## ఆర్థోపెడిక్ మెగా ఉచిత వైద్య శిబిరం విజయ వంతం



నారాయణపేట ఆగస్టు 21:లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320గా వారి సహకారంతో నారాయణపేట యశోద కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆర్థోపెడిక్ మెగా ఉచిత వైద్య శిబిరం విజయవం తం అయింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా లయన్ కుంభం శివకుమార్ రెడ్డి , మల్టిపుల్ కాన్సిల్ మెంబర్ లయన్ డాక్టర్ హరి నారాయణ బట్టడ్,క్లబ్ అధ్యక్షుడు లయన్ రవికుమార్ గౌడ్ ,కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోన,ట్రెజర్ లయన్ రాజేష్ పోలేపల్లి సీనియర్ సభ్యులు లయన్ శ్రీనివాస్ లాహోటి, లయన్ కృష్ణమూర్తి, లయన్ జనార్దన్, లయన్ సాయి నాథ్, లయన్ ఎస్. చక్రవర్తి గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తూ, ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామ్య మైన లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఎ సభ్యులకు, యశోద కేర్ హాస్పిటల్ వైద్య బృందానికి హృదయప...

## 52లయన్స్ క్లబ్ 'అన్న దానం'




నారాయణపేట, ఆగస్టు వ 21 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 52వ రోజు క్లబ్ అధ్య క్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.దివంగత కాంగ్రెస్ నేత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి స్మారకార్థం మాజీ డి సి సి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి అన్నదానాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యశోద ఆస్పత్రి వద్ద ఈ సంద ర్భంగా 350 మందికి అన్నదానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండ గా నిలవ డం,సామాజిక బాధ్యత గాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయ ణభటాడ్,భీమ్ చందర్ గౌడ్,ఆ...

## ప్రముఖ సీనియర్ నటి షావుకారి జానకి మృతి పట్ల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రకటిది .లోకల్ గైడ్.భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన దిగ్గజ నటి, పద్మశ్రీ షావుకారి జానకి మృతి పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "షావుకారి జానకి తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో వందలాది చిత్రాల్లో నటించి, తన సహజసిద్ధమైన నటనతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కథానాయకిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఆమె పోషించిన పాత్రలు ఎప్పటికీ చిరస్మరణీయం. 'షావుకారి' చిత్రంతో ప్రారంభమైన ఆమె నట ప్రస్థానం భారతీయ సినిమా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం" అని కొనియాడారు.ఆమె మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాకు...

## ప్రణాళిక బోర్డు వైస్ చైర్ మేన్ చిన్నారెడ్డి పై

మల్లి కార్జున్ ఖర్గే కి ఫిర్యాదు .

---- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 21: వనపర్తి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల ,నాయకులతో కలసి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం ఢిల్లీ లో మల్లికార్జున్ ఖర్గే కు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పై ఫిర్యాదు చేసిన ట్లు ఒక ప్రకటనలో ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ పై చిన్నారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆయన తెలిపారు. అంతే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీఫారమ్ ను డబ్బులకు అమ్ముకున్నారంటూ ఆరోపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అనుచిత వాక్యాలు చేసినందుకు చర్యలు తీసుకోవాలనీ కార్గేను కోరిన్నట్లు ఆ...

## కొమరం భీమ్ కాలనీలో 10లక్షలతో సీసీ రోడ్డు పనులకు నిర్మాణ పనులకు ప్రారంభించారు.సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్



లోకల్ గైడ్ ఆగస్టు 21 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట, గంధంపల్లి గ్రామపంచాయతీ లో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ. కొమరం భీమ్ కాలనీలో ఎన్నికల హామీల. లక్ష్యంగా అభివృద్ధి పనులు.గ్రామంలో మట్టి రోడ్ల కనబడకుండా సీసీ రోడ్డు నిర్మించడమే మా ధ్యేయం.రోడ్లు, తాగునీరు, విద్యుత్.. దశలవారీగా కోరం భీం కాలనీ అభివృద్ధి.ఇప్పటికే రూ.35 లక్షలతో కాలనీలో అభివృద్ధి పనులుబయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొమరం భీమ్ కాలనీ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్న గ్రామ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల నిధులతో న...

# కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ అంకిత్

డిసెంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలి



పాల్వంచ : లోకల్ గైడ్ న్యూస్ :పాల్వంచ మండలంలో నిర్మిస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వైద్య కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్, తరగతి గదులు, ప్రయోగశాలల భవనం తదితర నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్.. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల మేరకు నాణ్యతతో చేపట్టడంతో పాటు ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం వైద్య కళాశాల ప్రధాన భవనాలు, హాస్టల్ భవనాలు, ఆసుపత్రి, తరగతి గదులు, ప్రయోగశాలల భవనం తదితర పనులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టళ్ల నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్.. అంతర్గత రహదారులు, గ్రంథాలయం, తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యార్థుల వసతి తదితర మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ



పనులు చేపట్టాలని సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో బోధన కొనసాగుతున్నట్లు వివరించారు. నర్సింగ్ విద్యార్థులకు అందుతున్న బోధన, వసతి, తరగతి గదులు, ప్రయోగశాలలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుతున్నాయా, అదనంగా ఏవైనా వసతులు అవసరమా అనే అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం జిల్లాకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని అన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రతి పనికి నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించుకుని ముందుకు సాగాలని సూచించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన నిర్మాణ పనులను కూడా డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు, బోధనా సిబ్బంది, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత వైద్య, ఇంజినీరింగ్, నిర్మాణ శాఖల అధికారులు, నర్సింగ్ కళాశాల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఇలకమర్రి రాంరెడ్డి



# బిజెపి రాష్ట్ర నాయకులు గొట్టుముక్కల సురేష్ రెడ్డి జన్మదిన ఘనంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా రక్తదాన శిబిరం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్)బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు."రక్తదానం -- ప్రాణదానం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజాం మహంతకృష్ణ, బీజేవైఎం నాయకులు రామగిరి అఖిల్, రెండ్ల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి అంజి, బొడ్డుపల్లి సంపత్, రావిచిట్టి కుమార్, రాచకొండ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్‌కు శాలువాతో సత్కరించి, కోఆర్డినేటర్ కొర్ని అనిల్,



లోకల్ గైడ్ ఆగస్టు 21 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బలపాల గ్రామంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ & విజిలెన్స్ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్ దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్, మహబూబాబాద్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు చెన్నూరు వెంకన్న ఈరోజు బలపాల గ్రామంలోని వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు రజనీకాంత్ శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఐఆర్డీలో నిర్వహించిన "ఎల్‌నినోను అధిగమించడం--గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళిక" రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో ఇంచర్ల సర్పంచ్ ప్రసంగం



ములుగు జిల్లా లోకల్ గైడ్ హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీలో నిర్వహించిన "ఎల్‌నినోను అధిగమించడం--గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు ప్రణాళిక" రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరితో పాటు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముషినేపల్లి కుమార్ గౌడ్ వర్క్‌షాప్‌లో ప్రసంగించారు.గ్రామాల్లో నీటి సంరక్షణ, వ్యవసాయ చెరువుల నిర్మాణం, గ్రామీణ ఉపాధి కల్పన, వ్యవసాయం--ఉద్యానవనం--పశుసంవర్ధక--మత్స్య శాఖల సమన్వయం ద్వారా గ్రామ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, రైతులకు నీటి భద్రత కల్పించేలా వ్యవసాయ చెరువులు, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీబీ-జీ రామ్‌జీ ద్వారా గ్రామాల్లో అవసరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కోరారు.గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులను బలోపేతం చేసి, గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని సర్పంచ్ ముషినేపల్లి కుమార్ గౌడ్ వివరించారు.మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరితో పాటు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముషినేపల్లి కుమార్ గౌడ్ వర్క్‌షాప్‌లో ప్రసంగించారు.గ్రామాల్లో నీటి సంరక్షణ, వ్యవసాయ చెరువుల నిర్మాణం, గ్రామీణ ఉపాధి కల్పన, వ్యవసాయం--ఉద్యానవనం--పశుసంవర్ధక--మత్స్య శాఖల సమన్వయం ద్వారా గ్రామ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, రైతులకు నీటి భద్రత కల్పించేలా వ్యవసాయ చెరువులు, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీబీ-జీ రామ్‌జీ ద్వారా గ్రామాల్లో అవసరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కోరారు.గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులను బలోపేతం చేసి, గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని సర్పంచ్ ముషినేపల్లి కుమార్ గౌడ్ వివరించారు.

# ఖమ్మం పట్టణంలో సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం.

ఈ కార్యక్రమానికి హాజరైన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా. సుధాకర్



ఖమ్మం,ఆగస్టు21: లోకల్ గైడ్:ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారు హాజరై ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, రాబోయే కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి పలు అంశాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చర్చించారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారందరూ పాల్గొనడం జరిగింది.

# మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీపీ....ఎన్. శ్వేత ఐపిఎస్



హనుమకొండ జిల్లా క్రైమ్ న్యూస్,ఆగస్టు21(లోకల్ గైడ్ న్యూస్): మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ శుక్రవారం సందర్శించారు. ఈరోజు ఉదయం శిక్షణ కేంద్రాన్ని చేరుకున్న పోలీస్ కమిషనర్ కు శిక్షణ కేంద్రం పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు వివిధ అంశాలపై శిక్షణకై వచ్చే పోలీస్ అధికారులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదులను పరిశీలించి..ఈ కేంద్రం విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఇతర సిబ్బంది పనితీరును సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఆర్. ఐ సింహాచలం శ్రీనివాస్, ఆర్. ఎస్. ఐ రవి తేజ తో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ..! పల్లెలు పంట పొలాలతో పరవశించాలి.!!

--- ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పోచమ్మ నాభి శిలల పునర్ ప్రతిష్ఠ వేడుకల్లో మాజీ మంత్రి దంపతులు .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్టు 21:వీరభద్ర స్వామి, పోచమ్మ తల్లి చల్లని ఆశీస్సులతో గ్రామాలు పసిడి పంటలతో విరసిల్లాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖిల్లాఘనపురం మండలం బలిజపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ధ్వజ స్తంభ ,పోచమ్మ తల్లి నాభి శిలల పునర్ ప్రతిష్ఠ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయన సతీమణి వాసంతి లు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. బలిజపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పాటు శ్రీ పోచమ్మ అమ్మవారి నాభి శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి దంపతులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైలం బసవ కళ్యాణ ఆశ్రమ పీఠాధిపతి, మహా తపస్వి పూజ్య శ్రీ షడాక్షర బసవలింగ అవధూత స్వామి వారి ఆశీస్సులను మాజీ మంత్రి దంపతులు స్వీకరించారు. స్వామివారితో ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడి వారి ఆశీర్వాదం పొందారు. ఈ పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సమృద్ధి నెలకొనాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.అలాగే ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామ ప్రజలు ఐకమత్యంతో కొనసాగించడం అభినందనీయమన్నారు. భక్తుల విశ్వాసం, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మంలో రైతు కూలీల జాతీయ మహాసభలకు సన్నాహాలు

సెప్టెంబర్ 28న భారీ బహిరంగ సభ.. 29, 30న జాతీయ మహాసభలు --- ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ప్రకాష్




ఖమ్మం జిల్లా , కారేపల్లి, ఆగస్టు 21 (లోకల్ గైడ్) : ఖమ్మం నగరంలో సెప్టెంబర్ 28 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. ఖమ్మం లెనిన్‌నగర్‌లోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వై. ప్రకాష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025--26 సంవత్సరానికి ప్రకటించిన పంటల ధరలు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని విమర్శించారు. మొక్కజొన్న, వరి తదితర పంటలకు స్వల్పంగా ధరలు పెంచడం వల్ల రైతులకు ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రైతులు నష్టాల పాలయ్యే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని, వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని కోరారు. అమెరికా తదితర దేశాలతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలను పునఃసమీక్షించాలని వై. ప్రకాష్ డిమాండ్ చేశారు. వాణిజ్య ఒప్పందాలు దేశ రైతాంగ ప్రయోజనాలకు అనుకూలంగా ఉండాలి తప్ప, విదేశీ ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరించరాదని అన్నారు. ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో, సెప్టెంబర్ 28న ఖమ్మంలో భారీ బహిరంగ సభ, 29, 30 తేదీల్లో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కూలీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభ, జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని వై. ప్రకాష్ కోరారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు మండల రాజేంద్రప్రసాద్, ఎం. గిరి, ఎస్.కె. కాసిం, లింగన్న, మురళి, అప్పారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27న జేఏసీ ధర్నాను విజయవంతం చేద్దాం టీజీ ఈ జేఏసీ చైర్మన్ ఎం నరసింహారెడ్డి



నారాయణపేట ఆగస్టు 21:ఉపాధ్యాయ సమస్యలపై ఈ నెల 27 న నిర్వహించే జే ఏ సి ధర్నాను విజయవంతం చేయాలని టి జి ఈ జే ఏ సి చైర్మన్ ఎం.నర్సింహారెడ్డి కోరారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో టీజీ ఈ జేఏసీ భాగస్వామ్య సంఘా ల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న భాగస్వామ్య సంఘాల బాధ్యులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జేఏసీకి ఇచ్చిన మాటనునిలబెట్టుకోకపోవడం కారణంగా రాష్ట్ర శాఖ సూచనల మేరకు వెంటనే పీఆర్సీ, పెండింగ్ డి ఏ లు సిపిఎస్ రద్దు, ముఖ్యంగా మూడు నెలలుగా అభాస పాలవుతున్న హెల్త్ కార్డుల అమలు లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యాశాఖ లోని జి ఓ 25ను సవరణ చేసి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే లా,317 జి ఓ కు పరిష్కారంచూపాలని, పాత పెన్షన్ తదితర డిమాండ్ లతో ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రం లోని వివేకానంద పార్కు వద్ద జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ ఎం నరసింహారెడ్డి, జేఏసీలోని అన్ని భాగస్వామ్య సంఘా ల బాధ్యులు పిలుపు నిచ్చారు. అదేవిధంగా జిల్లాలో జరిగే ధర్నాను విజయవంతం చేయడానికి కదిలికట్టుగా పనిచేయాలని ప్రతి ఉద్యోగి ఉపాధ్యా యుడిని ఈ ధర్నాలో పాల్గొ నే విధంగా కృషి చేయాలని జిల్లా ఏసీ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా ఇప్పటికే ప్రతి ఉద్యోగి ప్రతినెల కనీసము పదివేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోతూ వ్యయ ప్రయాసలకు లోను అవుతూ పనిచేస్తున్నారని ఉద్యోగ ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. ఇక ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునే సమయ ము ఆసన్నమైందని అందువల్లనే వాయిదా వేసిన ఉద్యమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నట్లు జేఏసీ నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అడి షనల్ సెక్రటరీ జనరల్ వై జనార్దన్ రెడ్డి కో చైర్మన్లు రెడ్యా,భీమయ్య,సూర్య చంద్ర,సంతోష్ కుమా ర్,రామ్ రెడ్డి యశ్వంత్ భాగస్వామ్య సంఘాల సభ్యులు హైమావతి, వేణుగోపాల్, రఘువీర్ వాక్య నాయక్,వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులు, కుల దూషణ కేసులో నలుగురికి 18 నెలల జైలు శిక్ష.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వరకట్న వేధింపులు, వరకట్న నిషేధ చట్టం , ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో నలుగురు నిందితులకు నల్లగొండ ప్రత్యేక సెషన్స్ కోర్టు శిక్ష విధించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర , తెలిపారు.నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 24/2021, సెషన్స్ కేసు నంబర్ 41/2021లో ఐపిసి 498-ఏ, డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ సెక్షన్లు 3, 4 మరియు ఎస్/ఎస్టీ (పి ఓ ఏ) యాక్ట్ సెక్షన్ 3(1)(ఆర్)(ఎస్ ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో నిందితులు ఏ-1 కల్లూరి స్వామి నాథ్, ఏ-2 ప్రమీల, ఏ-3 కల్లూరి యాదయ్య, ఏ-4 కల్లూరి ఎల్లయ్యలను నేరస్థులుగా నిర్ధారించిన గౌరవ ప్రత్యేక సెషన్స్ జడ్జి, ఎస్సీ /ఎస్టీ కోర్టు కమ్ ×× అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి, శుక్రవారం తీర్పు వెలువరించారు. ఐ పి సి 498- ఏ కింద ఒక్కొక్కరికి 6 నెలల సాధారణ జైలు శిక్ష, రూ.1,000 చొప్పున జరిమానా. జరిమానా చెల్లించకపోతే అదనంగా 15 రోజుల జైలు శిక్ష. డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ సెక్షన్ 3 కింద ఒక్కొక్కరికి 6 నెలల సాధారణ జైలు శిక్ష, రూ.1,000 చొప్పున జరిమానా. జరిమానా చెల్లించకపోతే అదనంగా 15 రోజుల జైలు శిక్ష. ఎస్సీ /ఎస్టీ (పిఓఏ) యాక్ట్ సెక్షన్ 3(1)(ఆర్)(ఎస్) కింద ఒక్కొక్కరికి 6 నెలల సాధారణ జైలు శిక్ష, రూ.1,000 చొప్పున జరిమానా. జరిమానా చెల్లించకపోతే అదనంగా 15 రోజుల జైలు శిక్ష.నలుగురు నిందితులపై విధించిన మొత్తం జరిమానా రూ.12,000. మూడు నేరాలకు విధించిన శిక్షలు 6o6o6=18 నెలలు అయినప్పటికీ, అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో నిందితులు 6 నెలల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.ఈ కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పకడ్బందీ ఆధారాలను కోర్టులో సమర్పించడంలో కీలకంగా పనిచేసిన ఏ. రాజశేఖర్ రెడ్డి, ఎస్‌డి ఆఫ్ పోలీస్ (ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అధికారి), జి. వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్‌డీపీఓ, నల్లగొండ (దర్యాప్తు అధికారి), కేసులో ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన దర్శనం నర్సింహా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎస్సీ/ఎస్టీ కోర్టు, నల్లగొండ, అలాగే ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న కె. శివరాం రెడ్డి, ఎస్‌డీపీఓ, నల్లగొండ, కె. ఆది రెడ్డి, సీఐ ఆఫ్ పోలీస్, నల్లగొండ-×× (టౌన్) సర్కిల్, బి. శివ ప్రసాద్, ఎస్ఐ ఆఫ్ పోలీస్, నల్లగొండ రూరల్ పీఎస్, కేసు కోర్టు ప్రాసెస్‌లో సమన్వయంతో విధులు నిర్వహించిన డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్, కె. దుర్గారావు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, నల్లగొండ రూరల్ పీఎస్, లైజన్ అధికారులు పి. నరేందర్,ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో, నిష్పక్షపాతంగా చేపట్టి, నేరం రుజువయ్యేలా పకడ్బందీ ఆధారాలు సేకరించడంతో నిందితులకు శిక్ష పడేలా చేయగలిగామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

లోకల్ గైడ్ ఆగస్టు 21 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బాలికల భద్రతపై అవగాహనతో పాటు సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాపై అప్రమత్తత అవసరం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో బాలికల భద్రత, సైబర్ నేరాల నివారణ, మానవ అక్రమ రవాణా, భరోసా కేంద్రం సేవలు మరియు మహిళా భద్రతపై షీ టీం ఆధ్వర్యంలో ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని షీ టీం ఎస్‌ఐ సునంద మరియు సైబర్ క్రైమ్ ఎస్‌ఐ కరుణాకర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సైబర్ క్రైమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ , భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. షీ టీం సేవలు -- బాలికలకు భద్రతపై అవగాహన షీ-టీం ఎస్‌ఐ సునంద గారు షీ టీం విధులు, బాధ్యతలు, షీ టీంను ఏ విధంగా సంప్రదించాలి, షీ టీం సిబ్బంది నిర్వహించే విధులు, మహిళలు మరియు బాలికలు నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించి, గోప్యతతో ఎలా పరిష్కరిస్తారనే అంశాలను వివరించారు. అలాగే గ్రూమింగ్(Grooming) యొక్క ప్రాముఖ్యత, బాలికల రక్షణకు చట్టపరమైన భద్రత, ఎ-స్వభావ -- సామాజిక వినియోగం గురించి అవగాహన కల్పించారు.విద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో, శ్రద్ధగా చదువుకోవాలని, తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ సునంద గారు సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం సైబర్ క్రైమ్ ఎస్‌ఐ కరుణాకర్ గారు వివిధ రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, సందేశాలు, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఫోటోలు వంటి సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని, సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.భరోసా కేంద్రం సేవలపై అవగాహన భరోసా కేంద్రం సిబ్బంది భరోసా కేంద్రం అందించే సేవలు, విధులు మరియు బాధ్యతల గురించి విద్యార్థినులకు వివరించారు. మహిళలు, బాలికలు వేధింపులు, హింస లేదా ఇతర సమస్యలకు గురైనప్పుడు భరోసా కేంద్రం ద్వారా పొందగల సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సేవల గురించి అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) సిబ్బంది మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, అది ఏ విధంగా జరుగుతుంది, అక్రమ రవాణాకు గురయ్యే పరిస్థితులు ఏమిటి, దాని బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు..బాలికలు చట్టాలపై అవగాహన కలిగి, సైబర్ నేరాలు, ఇతర ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమ భద్రతతో పాటు సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.




**ముఖ్యమైన హెల్ప్ లైన్ నెంబర్లు:**

అత్యవసర సహాయం: 112 ,మహబూబాబాద్ షీ టీం నెంబర్: 8712656935 ,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 ,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్: 1098 మహిళ హెల్ప్ లైన్ నెంబర్: 181 , 600 మంది విద్యార్థినులకు అవగాహన ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ లింగమూర్తి మేడం, అధ్యాపక సిబ్బంది,సుమారు 600 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, సుధారాణి, ప్రియాంక, ఏహెచ్‌టీయూ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అబ్బుల్ నాయక్, అరుణ, భరోసా సిబ్బంది మౌనిక, జెబీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంఘం సహకారంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



ఖమ్మం, ఆగస్టు 21: లోకల్ గైడ్:ఈ కార్యక్రమంలో ఊూూ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలు, నాల్సా పథకాల గురించి వివరించారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితం, న్యాయం అందుబాటులో ఉండటం, భరణం, వేధింపులు లేని జీవితం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.వయోవృద్ధుల సంరక్షణ చట్టం, ఉచిత న్యాయ సహాయం, హెల్ప్ లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వయోవృద్ధుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్ష కవచం పంపిణీ.



లోకల్ గైడ్ తెలంగాణ . ఆగస్టు 21. మునుగోడు. గుట్ట కింది అన్నారం గ్రామంలో సర్పంచ్ ఎమ్. మల్లికార్జున్ రెడ్డి. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కవచం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, గీత కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న రక్షణ పరికరాలను సంఘంలోని ప్రతి సభ్యుడికి అందించాలని కోరారు. గీత కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించేలా సేఫ్టీ పరికరాలు, రక్షణ కవచాలు ప్రతి కల్లుగీత కార్మికులకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడువేముల సత్తయ్య రమేష్, వెంకన్న, శంకర్, శివరాం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎక్సైజ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక -అధ్యక్షుడిగా శ్రీకాంత్.. జనరల్ సెక్రటరీగా సౌకత్ అలీ



పెద్దపల్లి , ఆగస్టు 21: (లోకల్ గైడ్ )పెద్దపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని ఎక్సైజ్ శాఖ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డీటీఎఫ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శిరీష ఫలితాలను ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీగా సౌకత్ అలీ, కోశాధికారిగా విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా ప్రశాంత్, మహిళా సమైక్య కార్యదర్శిగా తిరుమల, పబ్లిసిటీ సెక్రటరీగా సురేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శిరీష, సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, స్రవంతితో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా, అందరినీ సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## నాంపల్లి గుట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం, ఇతర పనులపై అధికారులకు సూచనలు

లోకల్ గైడ్ తెలంగాణ సిరిసిల్ల వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(వీ టీ ఏ డీ ఏ) ఆద్వర్యంలో చేపడుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇక్కడికి తరలించారు. విమానం ఏర్పాటు చేసే, ఇతర సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను గడువులోగా పూర్తి చేసి.. భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ పూజలునాంపల్లి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. స్వామి వారికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## హామీలు నెరవేర్చండి.. లేదంటే సమ్మె తప్పదు -హామీల కోసం రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు

-300 ఆటోలతో పెద్దపల్లిలో భారీ ర్యాలీ.. 24 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు

--పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసీ గౌరవ అధ్యక్షుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి




పెద్దపల్లి , ఆగస్టు 21: (లోకల్ గైడ్ )కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో సమ్మెకు దిగుతామని ఆటో డ్రైవర్లు, ఓనర్ల జేఏసీ నాయకులు హెచ్చరించారు. హామీల అమలును డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆటో డ్రైవర్లు, ఓనర్ల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు సుమారు 300 ఆటోలతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి, ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో డ్రైవర్లు, ఓనర్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసీ గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ళ హరీష్ రెడ్డితో పాటు పలువురు ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కారణంగా ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్‌తో పోల్చి చెప్పినప్పటికీ, హామీలను అమలు చేయకుండా ఆటో డ్రైవర్లను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హామీల అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఈ నెల 24వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అదే రోజు రాష్ట్రంలోని జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లతో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నాయకులు ఆరోపించారు. మహాలక్ష్మి పథకం ప్రభావంతో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 24 నుంచి నిరవధిక సమ్మెకు దిగడం ఖాయమని స్పష్టం చేశారు.

## భూసేకరణ, పరిహార చెల్లింపు, పునరావాసం వేగవంతంగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ , పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ ,రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇదే విషయమై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 8 ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ నిధులు విడుదలైనందున, ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి పరిష్కరించాలని చెప్పారు.అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని వెల్లడించారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, ఏ ఎమ్మార్పీ ఎస్ ఈ జె. సాల్మన్ రాజు, తదితరులు హాజరయ్యారు.

## సినారె కళా మందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ పట్టణంలోని సినారె కళా మందిరంను పరిశీలించిన జిల్లా కలెక్టర్





లోకల్ గైడ్ తెలంగాణ, సిరిసిల్ల ఆగస్టు -21వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం భవనం ఆవరణ, లోపల జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. సినారె కళామందిరం భవనం సుందరీకరణ, లైటింగ్, సీటింగ్, సౌండ్ సిస్టం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ నిషేధిత భూములపై సమగ్ర విచారణ జరపాలి

-రెవెన్యూ మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి: బీజేపీ నాయకుల డిమాండ్



పెద్దపల్లి , ఆగస్టు 21: (లోకల్ గైడ్ )22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో చోటుచేసుకున్నట్లు వస్తున్న ఆరోపణలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్, ఏ.ఓ.కు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి సూచనలతో జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ చేర్పులు, తొలగింపులు, భూ రికార్డుల మార్పులపై ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టాలని కోరారు. జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల పూర్తి జాబితాను గ్రామం, మండలం, సర్వే నంబర్ వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని చేర్పులు, తొలగింపులపై సమగ్ర ఆడిట్ నిర్వహించడంతో పాటు ధరణి, భూ భారతి తదితర డిజిటల్ భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలని కోరారు. తప్పుగా 22ఏ జాబితాలో చేర్చిన భూములను గుర్తించి బాధిత యజమానులకు న్యాయం చేయాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులు, సిబ్బంది, మధ్యవర్తులు, ఇతర వ్యక్తుల పాత్రపై విచారణ జరపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అవినీతి, కుట్ర లేదా అక్రమ ఆర్థిక లబ్ధికి సంబంధించిన ఆధారాలు వెలుగులోకి వస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 22ఏ భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆరోపణలపై స్వతంత్ర న్యాయ విచారణ లేదా సీబీఐ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని నాయకులు డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు అనుమానాస్పదంగా జరిగిన కొత్త చేర్పులు, మార్పులను ప్రత్యేకంగా పరిశీలించి భూ రికార్డుల భద్రతను కాపాడాలని సూచించారు. విచారణ నివేదికను ప్రజలకు బహిర్గతం చేసి, బాధ్యులపై తీసుకున్న చర్యలను స్పష్టంగా ప్రకటించాలని కోరారు. ఇదే సమయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి చెందిన కంపెనీకి 'ఫీనిక్స్' అనే రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి వేల కోట్ల విలువైన ఆస్తులు బదిలీ అయ్యాయనే ఆరోపణలపైనా ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అందుబాటులో ఉన్న రికార్డులు, లావాదేవీలను పూర్తిగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. 22ఏ భూముల వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని లేదా ప్రభుత్వం వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. "ప్రజల భూముల విషయంలో ఎలాంటి అక్రమాలు, అవినీతి, అధికార దుర్వినియోగాన్ని బీజేపీ సహించదు. 22ఏ భూముల వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి వచ్చే వరకు ప్రజల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించకపోతే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం" అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజాం మహంత్, రామగిరి అఖిల్ కుమార్, ఉషణ అన్వేష్, మంతెన కృష్ణ, రెండ్ల వేణు, కుమార్, సంపత్, మహేష్, శ్రావణ్, వినోద్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకుస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



నారాయణపేట ఆగస్టు 21 రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూరు మండలంలోని మాగనూర్ అడవి సత్యారం,అమ్మపల్లి, కొల్పూరు మండలంలోని అన్ని గ్రామాలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు శివరాం రెడ్డి,జిల్లా సెక్రెటరీ ఆనంద్ గౌడ్,ఎమ్మార్వో రహమత్ ఆర్ ఐ సుధాకర్ రెడ్డిలి సర్పంచులు ముద్దు రాములు,ఆనందమ్మ,ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామాలలోని ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## సాగర్ శ్రీశైలంలో నుండి ఆంధ్రావాళ్లు నీటి దోపిడీకి పాల్పడుతుంటే జిల్లా మంత్రులు దద్దమ్మలుగా చూస్తూ ఉన్నారు .

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .ఈ జిల్లా మంత్రులు చేతకాని దద్దమ్మలు నాగార్జున సాగర్ నీళ్లను అంధ్రప్రదేశ్ యథేచ్ఛగా దోచుకొని పోతున్న కూడా నోరు ముసుకున్నారని శ్రీశైలం నుండి నిత్యం నీటి దోపిడీ జరుగుతున్నదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు శుక్రవారం బి ఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.జిల్లాలో ఈ ఇద్దరు మంత్రుల వల్ల వ్యవసాయం ఆగం అయిందని సాక్ష్యలతో సహా ఆంధ్ర నీటి దోపిడీని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున కానీ ప్రభుత్వం లో చలనం లేదు అని విమర్శించారు.శ్రీశైలా లో పోతిరెడ్డిపాడు ద్వారా పొక్క పెట్టి నదిని మొత్తంన్నీ మళ్లించుకుంటున్నారని కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఆంధ్ర వాల్ల ఆటలు సాగనివ్వలేదని సాగర్ ఓవర్ ఫ్లో అయి సముద్రం లో నీళ్లు వదిలినప్పుడు మాత్రమే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తీసుకుపోవాలి అని నిబంధన ఉందన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని దోచుకొని రాయలసీమ లోని అన్ని ప్రాజెక్టులను ఫుల్ గా నింపుకున్నారు ఆంధ్ర ప్రభుత్వం నాగార్జున సాగర్ లో ఇప్పుడు ఉన్నటువంటి నీటి కంటే తక్కువ వున్నప్పుడు కూడా సాగు నీరు ఇచ్చిన ఘనత మా కేసీఆర్ గారిదని 17 సార్లు వరుసగా నీళ్లు అందించాంఅది మా ఘనత చెప్పి మరి నీళ్లు ఇచ్చి చూపినంఎడమ కాల్వ కింద ఉన్న లిఫ్ట్ లకు కూడా పుష్కలంగా నీళ్లు ఇచ్చినమన్నారు.ఇవ్వాళ సాగర్ లో 532 అడుగుల నీటి మట్టం ఉంది ఇప్పుడు ఎడమ కాల్వకు నీళ్లు చక్కగా ఇవ్వొచ్చుజిల్లా మంత్రులు నిద్ర మత్తులో జుగుతున్నారుకేవలం పదవుల భయంతో ఆంధ్రకు లొంగిపోయి బ్రతుకుతున్నారు రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు ఎడమ కాల్వకు ఎందుకు నీళు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలిఇప్పుడు 30 టీఎంసీ ల నీరు సాగర్ అవైలబుల్ ఉన్నయ్... వాటితో సాగు నీరు ఇవ్వొచ్చుసాగర్ లో ఓ యాగం చేసి చేతులు దులుపుకొన్నారురైతులు పంటలు పండనివ్వొద్దు అని కుట్ర చేస్తున్నారు మండిపడ్డారు.పంటలు పండితే బోనస్, యూరియా ఇవ్వాలని కావాలనే ఈ ప్రభుత్వం దొంగచాటుగా నిర్ణయం తీసుకుంది.... మంత్రి కోమటిరెడ్డి పిచ్చోడిలా నీళ్లు ఇవ్వం అని చెప్తున్నాడు.. కోమటిరెడ్డిని ఉత్తమ్ ని, ఈ మ్మెల్యే లను గెలిపించి సాగర్ ఆయకట్టు రైతులు తప్పు చేశారుఇప్పటికైనా సాగర్ ఆయకట్టు రైతులు చైతన్యం కావలి... సాగర్ నీళ్లు మా హక్కు నీళ్లు ఎందుకు ఇవ్వరో చెప్పాలి ఆంధ్ర లో అక్కడ చక్కగా పంటలు సాగవుతున్నాయ్.. మరి మనకు నీళ్లు వద్దామనం అసలు హక్కుదారులం... మనకు ఇవ్వాళ తీవ్ర అన్యాయం జరుగుతుంది...వెంటనే ఎడమ కాల్వకు ,,మరియు లిఫ్ట్ లకు కూడా నీటిని విడుదల చేయాలి అని మా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి , నల్గొండ జెపి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లమోతు భాస్కరరావు హుజూర్నగర్ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగరపార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ పలువురు కార్పొరేటర్లు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

## మానోపాడ్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 21....మానోపాడ్: వార్షిక తనిఖీల్లో భాగంగా మానోపాడ్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులు, సిబ్బంది కిట్, వాహనాలను పరిశీలించారు. కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు, బీట్ పెట్రోలింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో సేవాభావం, నిజాయితీతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. డయల్-100/112కు వేగంగా స్పందించాలని, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పోలీస్ యాప్‌లను సమర్థంగా వినియోగించి నేరాలను అరికట్టాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో ఎస్పీ, డీఎస్పీ మొక్కలు నాటారు. ఎస్ ఐ స్వాతి ఉన్నారు

## భద్రాచలం వరకు రైల్వే లైన్ పూర్తి చేయాలి రైల్వే సమస్యలపై గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, ఆగస్టు 20 (లోకల్ గైడ్): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైల్వే సమస్యల పరిష్కారానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గళమెత్తారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, ప్రయాణికుల సమస్యలు, స్టేషన్ల అభివృద్ధి తదితర అంశాలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో గురువారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఎంపీ రఘురాం రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు.భద్రాచలం వరకు రైలు మార్గం అత్యవసరం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పేరును భద్రాద్రి కొత్తగూడెం లేదా కొత్తగూడెం రైల్వే స్టేషన్‌గా మార్చాలని ఎంపీ కోరారు. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీరామచంద్రుడి పుణ్యక్షేత్రమైనప్పటికీ ఇప్పటికీ రైల్వే మార్గం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. భద్రాచలం వరకు రైల్వే లైన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, భవిష్యత్‌లో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానించే కీలక రైల్వే కూడలిగా అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం నుంచి తిరుపతికి 'భద్రాద్రి ఎక్స్‌ప్రెస్' పేరుతో కొత్త రైలును ప్రవేశపెట్టాల్సిన అవసరాన్ని రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు.రైల్వే ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయ మార్గాలు : ఖమ్మం అర్బన్, పాలేరు నియోజకవర్గాల్లోని సారవంతమైన వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో డోర్నకల్--మిర్యాలగూడ రైల్వే లైన్ ప్రాజెక్టును చేపట్టాలని ఎంపీ రఘురాం రెడ్డి పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ రైల్వే ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఖమ్మం రైల్వే స్టేషన్ పనులు వేగవంతం చేయాలి : అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కోవిడ్ సమయంలో నిలిచిపోయిన రైళ్లను తిరిగి పునరుద్ధరించడంతో పాటు తడికలపూడి, మధిర ప్రాంతాల్లో మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కారేపల్లి, గాంధీపురం ఆర్వోబీలు పూర్తి చేయాలి : కారేపల్లి, గాంధీపురం ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీ కోరారు. అగ్రహారం వద్ద అసంపూర్తిగా ఉన్న అండర్‌పాస్ పనులను కూడా వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైల్వే భూమి మార్పిడిపై దృష్టి : భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ అప్రోచ్ రోడ్డు విస్తరణకు అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీ కోరారు. ఖమ్మం రైల్వే స్టేషన్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ భూమిని ఇందుకు వినియోగించే అంశంపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.కస్బాబజార్--గాంధీచౌక్ వరద ముంపు సమస్య పరిష్కరించాలి : ఖమ్మం నగరంలోని కస్బాబజార్--గాంధీచౌక్ ప్రాంతంలో తరచూ ఎదురవుతున్న వరద ముంపు సమస్యను కూడా ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థను విస్తరించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన రైల్వే రవాణా సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎంను కోరారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఆదిలాబాద్ లో అన్నీ ఉన్న బీజేపీ ఎంపీలు ఎమ్మెల్యేలు యువత భవిష్యత్తుకు సున్నం పోస్తున్నారు...




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు: ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం చేపడుతున్న ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నవారు విలువైన అభిప్రాయాలను వెల్లడించారు.. ఆదిలాబాద్ పునరుద్ధరణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమిస్తామని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జోగు రామన్న పాల్గొని మాట్లాడారు. ఆదిలాబాద్ సీసీఐ పునరుద్ధరణ అనేది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య కాదని, వేలాది కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉన్న అంశమని అన్నారు. సీసీఐని పునఃప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు . సీసీఐ పునరుద్ధరణ కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సీసీఐ మూతపడటంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వేలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అవసరమైతే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను, మేధావులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని జోగు రామన్న స్పష్టం చేశారు. ఆదిలాబాద్ యువత ఉద్యోగాలు కల్పించేలా సీసీఐ పునర్ ప్రారంభం కొరకు సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి అన్నారు. సాధన కమిటీ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల సంపూర్ణ మద్దతు లభిస్తుంది అన్నారు..ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ నాగేశ్వర్,జస్టిస్ చంద్రకుమార్, మాజీ మంత్రి జోగు రామన్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసోజు శ్రావణ్, న్యూ డెమోక్రసీజీఎ.చలపతిరావు,ూ×ఖీణదీ రాష్ట్ర కార్యదర్శి జోజి రెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నందిరామయ్య,ఎచీ+ూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారి రవికుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ూణుాఖ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద నవీన్, సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో. కన్వీనర్స్ ఇజిగిరి నారాయణ,లోకారి పోశెట్టి, కొండ రమేష్, జగన్ సింగ్, వెంకట్ నారాయణ,సంగేపు బొర్రన్న ముడుపు ప్రభాకర్ రెడ్డి, చిలుక దేవదాస్, ఈశ్వర్దాస్, జిల్లా నాయకులు బొజ్జ ఆశన్న, భూట్టి శివ, వాగ్మారె ప్రశాంత్,అశోక్, మాడవి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్కటూరులో 'మన పోలీస్ - మన ఊరు' కార్యక్రమం

గ్రామంలో 24 సీసీటీవీ కెమెరాలు ప్రారంభించిన సీపీ రష్మీ పెరుమాళ్




సిద్దిపేట, ఆగస్టు 21(లోకల్ గైడ్): ప్రజలకు, పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన 'మన పోలీస్ – మన ఊరు' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ శుక్రవారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్కటూరు గ్రామాన్ని సందర్శించారు. సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 24 సీసీటీవీ కెమెరాలను సీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పోలీస్ వర్సెస్ విలేజ్ యూత్ మధ్య ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలని సూచించారు. ఎంపీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి 100 మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని సీపీ స్వయంగా మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీఎస్ పాఠశాలలో వర్షపు నీటి నిల్వ ఏర్పాటును ప్రారంభించారు. ఆదిత్య ఐ హాస్పిటల్, ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్, అగర్వాల్ ఐ హాస్పిటల్‌ల సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించారు. అనంతరం సురభి మెడికల్ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై నృత్య ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. వెల్కటూరు విద్యార్థులు, యువత యోగా, ధ్యానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ యోగాసన ప్రదర్శన చేశారు. ఆకస్మిక గుండెపోటు సమయంలో ప్రాణాలు కాపాడేందుకు చేపట్టాల్సిన సీపీఆర్ విధానాన్ని సురభి మెడికల్ కళాశాల వైద్యులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ హరీష్ డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుందని, డీ–అడిక్షన్ చికిత్స ద్వారా వ్యసనం నుంచి బయటపడవచ్చని వివరించారు. డీఆర్‌యూజీఎస్‌లో డీ అంటే డేంజరస్, ఆర్ అంటే రిస్కీ అండ్ రూత్‌లెస్, యూ అంటే అన్‌హెల్తీ అండ్ అన్‌కంట్రోల్డ్, జీ అంటే గోల్ కిల్లింగ్, ఎస్ అంటే సోషల్ లైఫ్ కిల్లింగ్ అని వివరించారు. అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ మాట్లాడుతూ సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 250కి పైగా గ్రామాల్లో 1,400కు పైగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీటీవీలతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. 'సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర' ద్వారా 700 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 112కు కాల్ చేయాలని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వెల్కటూరు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు అడిగేవారిని నమ్మవద్దని, అది మోసమని హెచ్చరించారు. ఫోన్లకు వచ్చే ఉచిత బహుమతుల లింకులను క్లిక్ చేయవద్దని, పొరపాటున క్లిక్ చేస్తే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత స్మార్ట్‌ఫోన్‌ను జ్ఞానం పెంచుకోవడానికి, ఆన్‌లైన్ ఈ–లైబ్రరీ ద్వారా చదువుకోవడానికి ఉపయోగించుకోవాలని సూచించారు. ఆడపిల్లలపై వివక్ష చూపకుండా వారి కలలు, ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్ రహిత సురక్షిత సిద్దిపేట నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఏఆర్ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీబాబు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో శ్రీ సత్యసాయి నిత్య అన్నదాన పథకం వార్షికోత్సవ వేడుకలు



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'శ్రీ సత్యసాయి నిత్య అన్నదాన పథకం' 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులు, వారి సహాయకులకు ఆకలి ఇబ్బందులు కలగకుండా గత 14 సంవత్సరాలుగా నిరంతరాయంగా పౌష్టికాహారంతో కూడిన అన్నదానం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తితో శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలతో పాటు సమతుల్యమైన, పౌష్టికాహారం అందడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సరైన పోషకాహారం అందినప్పుడే రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్య అన్నదాన పథకం ద్వారా సమితి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిస్వార్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజంలోని నిరుపేదలకు అండగా నిలుస్తున్న నిర్వాహకులు, దాతలు, స్వచ్ఛంద సేవకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రోగుల సహాయకులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గత 14 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, రిమ్స్‌కు వచ్చే నిరుపేద రోగులు, వారి సహాయకులకు అండగా నిలుస్తున్న శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకుల సేవలను అధికారులు అభినందించారు. అనంతరం రిమ్స్ సిబ్బందికి వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ సింగ్ రాథోడ్, శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు, సభ్యులు, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హులు, మృతులు, డూప్లికేట్, చిరునామా మారిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిచేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ూ×=) ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారం–6 దరఖాస్తులు, డిక్లరేషన్ ఫారాలు, ధ్రువపత్రాల సమర్పణ, ూాణ (ూఎంవత్‌వవ, ూప్తఅట్‌వం, ఐముఃఎ, ఐబజూశ్రీఅఛ్‌వ) ఓటర్ల పరిశీలన, నో–మ్యాపింగ్, వివిధ అనామలీస్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కుకు దూరం కాకుండా చూడటమే ూ×= ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అదే సమయంలో ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, ఖచ్చితంగా, విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురించిన అనంతరం అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారం–6 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఫారం–6తో పాటు నిబంధనల ప్రకారం అవసరమైన డిక్లరేషన్ ఫారం, సంబంధిత ధ్రువపత్రాలను జత చేయాలని సూచించారు. జిల్లాలో ూాణ జాబితాలో ఉన్న ఓటర్ల పరిశీలన ప్రక్రియ 95 నుంచి 98 శాతం వరకు పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను గుర్తించి, నిబంధనల ప్రకారం అవసరమైన సవరణలు చేపడతామని చెప్పారు. గతంలో ూాణ జాబితాలో పొరపాటున పేరు తొలగించబడినా, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు కనిపించకపోయినా అర్హత కలిగిన వారు మళ్లీ ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకుని తమ పేరును నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలోని తప్పులు, నో–మ్యాపింగ్, అనుమానాస్పద వివరాలు, ఇతర అనామలీస్‌ను గుర్తించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, దీూాలు క్షేత్రస్థాయిలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న దీూాలు ఓటర్లకు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. నోటీసులు అందజేసే సమయంలో వాటి ఉద్దేశ్యం, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియ, అవసరమైన ధ్రువపత్రాల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఫారం–6, డిక్లరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియ ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 16 వరకు కొనసాగుతుందని తెలిపారు. నోటీసులు, రీ–హియరింగ్, క్లెయిమ్స్‌కు సంబంధించిన ప్రక్రియ సెప్టెంబర్ 20 వరకు కొనసాగుతుందని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, ఖచ్చితంగా, విశ్వసనీయంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, దీూాలు, దీూాలు అందించే సహకారం ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి. ఆర్.వో స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, నగేష్, గౌలి సంజీవ్ కుమార్, మోహన్, వెంకటస్వామి, ప్రశాంత్, లక్ష్మి, ఎండి అఫ్రీద్, ఎండి శుభన్ అలీ, వినోద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా కామ్రేడ్ వైవి రావు ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కడారి సునీల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా కామ్రేడ్ పూసల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా ఏఐటీయూసీ నాలుగవ మహాసభలు సుల్తానాబాద్ యశోద నరహరి ఫంక్షన్ హాల్లో జరిగిన సందర్భంగా జిల్లా నూతన కమిటీ 35 మంది కౌన్సిల్, 17 మంది కార్యవర్గం, 9 ఆఫీస్ బేరర్స్. మొత్తం 35 మందితో జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాలరాజ్ ప్రకటించారు. అధ్యక్షులుగా కామ్రేడ్ వైవి రావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కడారి సునీల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కామ్రేడ్ పూసల రమేష్ ఉపాధ్యక్షులుగా కే రాజారత్నం జూపాక రామచందర్. సహాయ కార్యదర్శులుగా నాంసాని శంకర్ శనిగరపు చంద్రశేఖర్ నూనేటి రాధమ్మ. కోశాధికారిగా రెడ్డపాక లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని కామ్రేడ్ బాలరాజు గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి సహకరించిన అందరికీ అభినందనలు నూతనంగా మరొకసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కడారి సునీల్ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి:

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టురాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావుగా, నిర్దేశిత గడువులోగా కొనసాగేందుకు ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు భూసేకరణ ప్రక్రియ కీలకమని తెలిపారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి అవసరమైన నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, భూసేకరణ కోసం రూ. 2,800 కోట్లను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ప్రాజెక్టుల ద్వారా కొత్త ఆయకట్టు సృష్టించడమే లక్ష్యంగా భూసేకరణ, పునరావాస ప్రక్రియలను సమాంతరంగా వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ, పునరావాస పనుల కారణంగా ప్రాజెక్టుల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడంతో పాటు, అవసరమైన చోట నిర్వాసితులకు పునరావాస చర్యలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల పనుల పురోగతి, భూసేకరణ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ అంశాల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోఅదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వందలాది ఆటోలతో భారీ ర్యాలీ

ప్రభుత్వం దిగివచ్చేదాక పోరాటాన్ని ఆపేది లేదు

ఆటోల నిరవధిక బంద్ ద్వారా కాంగ్రెస్తో తాడోపేడో తేల్చుకుంటాం

ఈనెల 24న రాష్ట్రవ్యాప్త హైవే రోడ్ల దిగ్బంధం

25న హైదరాబాదు సచివాలయం ముట్టడి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్) ఆటోల ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైన ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్, ఆటో జేఏసీ జిల్లా అధ్యక్షులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరై మాట్లాడారు ఆటో జేఏసీ జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి అధ్యక్షతన పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి వందలాది ఆటోలతో భారీ ర్యాలీ బయలుదేరి కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగి, ధర్నా చేసి అనంతరం కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన ఆటో సంక్షేమ బోర్డు,12 వేల రూలు, ఆటోనగర్లు తదితర వాటిని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చేదాకా ఆటోల రాష్ట్ర వ్యాప్త నిరవధిక బంద్ కొనసాగుతుందని ఈనెల 24న హైవే రోడ్ల దిగ్బంధం, 25న హైదరాబాద్ సచివాలయం ముట్టడి కార్యక్రమాలు ఉంటాయని నాయకులు మాట్లాడుతూ అన్నారూ ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్కే జబ్బర్, కాంపెల్లి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు,జిల్లా కో కన్వీనర్లు బంధారపు శంకర్, బండ సురేష్, ఎస్ కే జావీద్, రామగుండం ఇన్చార్జి మడిపెద్ది రమేష్, రామగుండం అధ్యక్షులు ఎస్ డి బురహాన్, పాలకుర్తి అధ్యక్షులు బెక్కం శంకర్, పెద్దపల్లి ఇన్చార్జి యాదగిరి శంక

## యువత సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, పబ్లిక్ రీడింగ్ రూమ్ ప్రారంభం

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుమారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు, యువత కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లోని ఉర్దూ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉర్దూ అకాడమీ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్, పబ్లిక్ రీడింగ్ రూమ్లను శుక్రవారం కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు చెందిన యువత, నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు పబ్లిక్ రీడింగ్ రూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను యువతీ యువకులు వినియోగించుకుని విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఖలీం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సస్టెయిన్‌ఎక్స్ 2026 సదస్సు భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధమైన నిర్మాణ సంస్థలు

తెలంగాణ ఐటి జాయింట్‌సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి



గండిపేట్, ఆగస్టు 21 లోకల్ గైడ్ : స్థిరమైన అభివృద్ధి, బాధ్యతాయుత నాయకత్వం, భవిష్యత్‌కు సిద్ధమైన సంస్థల నిర్మాణంపై సమగ్ర చర్చలకు వేదికైన సస్టెయిన్‌ఎక్స్ వార్షిక సదస్సు 2026 శుక్రవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి సర్కిల్ డివిజన్ పరిధిలోని వట్టి నాగులపల్లి ఈవెంటర కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు . తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ (టీఎఫ్‌ఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, సంస్థల ఉన్నతాధికారులు, నిపుణులు, సామాజిక రంగ ప్రతినిధులు ఆతిథ్యం ఇచ్చారు. హైదరాబాద్ మౌలిక వసతుల భవిష్యత్తుపై ఐఏఎస్ అధికారి తెలంగాణ ఐటి జాయింట్‌సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి అభివృద్ధిదారులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ..... ప్రొక్యూర్‌మెంట్ కాన్‌క్లేవ్‌లో విలువ, మౌలిక వసతుల స్థిరత్వం, సుస్థిర కొనుగోళ్లపై నిపుణులు తమ అభిప్రాయాలను తెలుసుకొని ప్రజలు, సాంకేతికత, ఆరోగ్యం, సామాజిక బాధ్యత అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఈ వేదికలో సుస్థిరతను కేవలం పర్యావరణ పరిరక్షణకే పరిమితం చేయకుండా సాంకేతికత, సంస్థాగత నాయకత్వం, మౌలిక వసతులు, సుస్థిర కొనుగోళ్లు, భవిష్యత్ కార్యాలయాలు, ఆరోగ్య రంగం, సీఎస్ఆర్, పౌర సేవలు, సుస్థిర పర్యాటకం వంటి విభిన్న అంశాలపై జరిగిన చర్చలు సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. సాంకేతికత, సంస్థల అభివృద్ధి, సేవా నాణ్యత, బాధ్యతాయుత వృద్ధి అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం సర్వీస్ పార్టనర్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. టీఎఫ్‌ఎంసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాథల సత్యనారాయణ మాట్లాడుతూ.... జీసీసీ కాన్‌క్లేవ్ ప్రత్యేక ఆకర్షణ నిలిచింది, సుస్థిర సంస్థల నిర్మాణంలో జీసీసీల మారుతున్న పాత్ర" అనే అంశంపై విస్తృత చర్చ జరిగాయన్నారు. అలాగే టీఎక్స్ హాస్పిటల్స్, కిమ్స్ హాస్పిటల్స్ ప్రతినిధులతో ఆరోగ్య రంగ



నాయకత్వంపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. యాదాద్రి, పోచంపల్లి ప్రాంతాలను సుస్థిర పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసే అవకాశాలపై కూడా ప్రత్యేక ప్రదర్శనలు జరిగాయి. ప్రభుత్వ విధానాలు, పరిశ్రమ, సాంకేతికత, మౌలిక వసతులు, ఆరోగ్యం, సీఎస్ఆర్, పౌర సేవలు, పర్యాటకం వంటి రంగాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సుస్థిర ఆలోచనలను కార్యాచరణాత్మక భాగస్వామ్యాలుగా మార్చడమే సస్టెయిన్‌ఎక్స్ 2026 ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. సదస్సు ముగింపు సందర్భంగా వ్యాపార ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్ జోన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యూజన్ డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల చెందిన ప్రతినిధులు,వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకుస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి




నారాయణపేట ఆగస్టు 21రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూరు మండలంలోని మాగనూర్ అడవి సత్యారం,అమ్మపల్లి, కొల్పూరు మండలంలోని అన్ని గ్రామాలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు శివరాం రెడ్డి,జిల్లా సెక్రెటరీ ఆనంద్ గౌడ్,ఎమ్మార్వో రహమత్ ఆర్ ఐ సుధాకర్ రెడ్డిలి సర్పంచులు ముద్దు రాములు,ఆనందమ్మ,ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామాలలోని ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

13 పదవులకు 36 నామినేషన్లు.. 25న పోలింగ్, అదే రోజు ఫలితాల వెల్లడి



నారాయణపేట ఆగస్టు 21: పోలీసు అధికారుల సంఘం ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఈ నెల 18న ఎన్నికల నోటిఫి కేషన్ విడుదల కాగా, శుక్రవారం నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్త యింది. పోలీసు హెడ్ క్వాటర్స్ నుండి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ ,సర్కిల్ వారీగా సీఐ లు వివిధ వింగ్స్ వారిగా డీఎస్పీ మహేష్ నామినేష న్లు స్వీకరించారు. మొత్తం 13 పదవులకు 36 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ఎన్ని కల నోడల్ అధికారిగా డి డి ఆర్ బి డీఎస్పీ మహేష్ నిర్వహించనున్నారు.నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ శనివారంనిర్వహించనున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్య ర్థులు ఈ ఏడాది జనవరి 1 నాటికి కనీసం ఐదేళ్ల సర్వీ స్ పూర్తి చేసి ఉండాలి. అలాగే ఉద్యోగ విరమణకు ఇంకా ఐదేళ్ల సర్వీస్ ఉండా లి. గత మూడేళ్లలో ఎలాం టి మేజర్ పనిష్మెంట్ ఉండ కూడదు. అదేవిధంగా రెండు పర్యాయాల కంటే ఎక్కువగా సంఘం పదవిని నిర్వహించి ఉండకూడదు.ఈ నిబంధనలకు అనుగు ణంగా లేని నామినేషన్లను పరిశీలన సమయంలో తిరస్కరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారం భించి, అనంతరం ఎన్నికల ఫలితాలను వెల్లడించను న్నారు.ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు అనం తరం అధ్యక్షుడు, కార్య దర్శి, కోశాధికారి తదితర పదవులను ఎన్నుకోను న్నారు. ఎన్నికైన సంఘం ప్రతినిధులు మూడేళ్ల పాటు పదవుల్లో కొనసా గనున్నారు.పోలీసు అధికా రుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, ఐక్యత కోసం సంఘం ఎన్నికలు సజావు గా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలిలక్ష్మిపతి గౌడ్

నారాయణపేట ఆగస్టు 21:జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ శ్రీమతి. వింధ్య నాయక్ సీనియర్ సివిల్ జడ్జి గారి ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్ లోని శశపల్లి గ్రామంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం (వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే) సందర్భంగా ఆవగా హన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ వృద్ధుల తో మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. వృద్ధుల సంరక్షణ మరియు సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, పథకాల గురించి అవగాహన కల్పించడం. ముఖ్యంగా, "తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007" గురించి వివరించారు .ఈ చట్టం ప్రకారం, పిల్లలు మరియు వారసులు తమ తల్లిదండ్రులకు సీనియర్ సిటిజన్లకు ఆర్థిక సహాయం అందించడం, వారి బాగోగులు చూడటం వంటివి వారి చట్టబద్ధమైన బాధ్యత. ఈ చట్టం ప్రకారం, పిల్లలు మరియు వారసులు తమ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా సహాయం అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత. ఈ చట్టం ద్వారా, వృద్ధులు తమ పిల్లల నుండి లేదా వారసుల నుండి సరైన సంరక్షణ మరియు మద్దతు పొందే హక్కును కలిగి ఉంటారు. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధ పౌరుల భరణ పోషణ సంక్షేమమునకుగాను సమర్ధవంతమైన నిబంధన , వృద్ధులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. వృద్ధులకు వైద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఇతర సంక్షేమ సేవలను అందించాలన్నారుఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, క్రాంతి జూనియర్ అడ్వకేట్ మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి దినకర్ , పంచాయత్ సెక్రటరీ కృష్ణ , గ్రామా సర్పంచ్ మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 22న కోర్టు భవనాలు ప్రారంభం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య



INVITATION

PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MANCHERIAL DISTRICT

AND

PRESIDENT AND MEMBERS OF BAR ASSOCIATION, BELLAMPALLI

Cordially invite you on the occasion of

INAUGURATION OF

COURT BUILDING FOR JUNIOR CIVIL JUDGE AT BELLAMPALLI, MANCHERIAL DISTRICT

BY

HON'BLE SRI JUSTICE NAGESH BHEEMAPAKA,
JUDGE, HIGH COURT FOR THE STATE OF TELANGANA,
AND
ADMINISTRATIVE JUDGE OF MANCHERIAL DISTRICT

ON

SATURDAY, THE 22ND DAY OF AUGUST, 2026 AT 12.00 NOON

SRI MERUGU SRINIVAS,
PRESIDENT, BAR ASSOCIATION,
BELLAMPALLI.

SRI A. VEERAIAH,
PRL. DISTRICT AND SESSIONS JUDGE,
MANCHERIAL DISTRICT.

5:12 PM

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈనెల 22న జిల్లాలోని మందమర్రి,బెల్లంపల్లి ప్రాంతాలలో కోర్టుల నూతన భవనాలను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమాపాక ప్రారంభించనున్నట్లు మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 22న ఉదయం 9.30గంటలకు మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును,మధ్యాహ్నం12గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి : రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

భూసేకరణ కోసం రూ.2,800 కోట్లు విడుదలకు ముఖ్యమంత్రి ఆమోదం

కొత్త ఆయకట్టు సృష్టించేలా భూసేకరణ, పునరావాస పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి

ఖానంపల్లి ఎఫ్ఎన్‌టీ భూసేకరణకు రూ.5.40 కోట్లు విడుదల

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి



పెద్దపల్లి, ఆగస్టు-21:(లోకల్ గైడ్ )రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం వెంటనే రూ.2,800 కోట్లు




విడుదల చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.పెద్దపల్లి జిల్లాలో చేపడుతున్న భూసేకరణపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ధర్మారం మండలం కానంపల్లి గ్రామంలో కొత్త నూతన చెరువు నిర్మాణం ఎఫ్ఎన్‌టీ (ఖీశీతీఎఖఅశీఅ శీట చీవష ఖఅఎ) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం రూ.5.40 కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలోనే రైతులకు పరిహారం చెల్లించి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీధర్,డీఈ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేనకోడలు వివాహానికి ప్రముఖులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆహ్వానం





( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఆగస్టు 27వ తేదీన జరగనున్న తమ మేనకోడలు రాణి--శివకుమార్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రముఖులను సాదరంగా ఆహ్వానించారు.వివాహ ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన శుభలేఖలను అందజేశారు.

# వెంకటేశ్వర్ రెడ్డి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి.

నారాయణపేట ఆగస్టు 21:కాంగ్రెస్ దివంగత నేత చిట్టెం వెంకటేశ్వర రెడ్డి లాంటి ఫైర్‌బ్రాండ్ రాజకీయ నాయకుడు మరొకరు లేరని, ఆయన దరిదా పుల్లోకి కూడా ఎవరూ రాలేరని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మాజీ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం.శివ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో చిట్టెం వెంకటేశ్వర రెడ్డి 60వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.చిట్టెం వెంకటేశ్వర రెడ్డి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కావాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారని కుంభం శివకు మార్ రెడ్డిఅన్నారు.ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని పేర్కొన్నా రు.చిట్టెం వెంకటేశ్వర రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయ సాధన కోసం, ఆయన కన్న కలలను నిజం చేయడం కోసం తన సుదీర్ఘ రాజకీయ జీవితం లో ఎన్నో కష్టాలు, ఓటము లు, అవమానాలు,కేసులు ఎదుర్కొన్నానని తెలిపారు.సాగునీటితో నారాయణపేటకు కొత్త రూపుఎమ్మెల్యేగా చిట్టెం పర్ణిక రెడ్డి గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకువచ్చామని కుంభం శివకుమార్ రెడ్డి అన్నా రు.ఈరోజు ప్రతి చెరువుకు నీళ్లు తీసుకొచ్చాం.దీనిపై కొందరు విమర్శలు చేయ డం వారి అజ్ఞానానికి నిదర్శనం" అని వ్యాఖ్యా నించారు.రాజకీయంగా తనకు మోసం జరిగిన సందర్భంలో కూడా నిస్పృ హ చెందకుండా ప్రజల్లోకి వెళ్లానని, ప్రజలు తన వెంట సైనికుల్లా కదిలి ఈరోజు తలెత్తుకొని గర్వం గా నిలబడే స్థాయికి తీసు కువచ్చారని అన్నారు. మరోవైపు మాతా శిశు ఆసుపత్రి,పార మెడికల్ కాలేజీ, మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం జరుగు తోందని అన్నారు.డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు కొన్ని మండలా ల్లో మంజూరు అయ్యాయ ని తెలిపారు.మెరుగైన రహదారుల నిర్మాణం,రైల్వే లైన్ ల అభివృద్ధితో వాణిజ్య ప్రాంతం అవుతుంది.ఈ ప్రాంత ప్రజల 90 ఏళ్ల కల అయిన రైల్వే లైన్ కోసం భుసేకరణ కోసం రూ.430 కోట్ల రూ.లు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించకుండా తప్పించుకొని తిరిగిన వారు,ఆ రైతులను పోలీసులతో కొట్టించినవారు ఈరోజు మక్తల్ -పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూసేకరణ, నష్టపరిహారంపై సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తే కూడా వద్దని అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ఖబర్దార్.. నోటికాడ ముద్దను లాక్కునే వారికి తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు.ఎత్తిపోతల పథకంలో ప్రతి రైతుకు న్యాయం చేస్తామని, ఎక్కడా అక్రమాలు, అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఆరోపణలు చేసేవారు ఆధారాలతో రావాలని సవాల్ చేశారు.

### పదవులు ఇక అవసరం లేదు..

ప్రజాసేవే ముఖ్యం.తాను ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆఖరి శ్వాస వరకు సేవాభావంతో పనిచేశానని కుంభం శివ కుమార్ రెడ్డి



తెలిపా రు."నా స్థానంలో మరొకరు ఉంటే ఆత్మహత్య చేసు కునేవారేమో" అని ఎన్నో అవమానాలు ఎదురైనా ప్రజల కోసం వెనుకడుగు వేయలేదని భావోద్వేగన్ని వ్యక్తం చేశారు.చిట్టెం వెంకటేశ్వర రెడ్డి ఆశయ సాధనలో విజయం... మీ అందరి సహకారంతో చిట్టెం వెంక టేశ్వర రెడ్డి గారి రక్తం చిట్టెం.పర్ణికమ్మ ను ఎమ్మె ల్యేగా గెలిపించుకుని, ఆయన ఆశయాన్ని సాధిం చుకున్నాం. ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఉందనీ అన్నా రు.అధికారం అనేది రాచ రికం కాదని, అధికార దర్పం ప్రదర్శించడం అంత కన్నా కాదని నిరూపిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సేవ చేస్తున్నామని తెలిపారు.ఒక్క ఓటు వేస్తే నలుగురం సేవకులుగా పనిచేస్తామని చెప్పాం. అదే మాటను ఇప్పుడు నిజం చేస్తున్నాం" అని అన్నారు.

### సేవకార్యక్రమాలకు మళ్ళీ పునరకితం..

లయన్స్ క్లబ్ నుంచి ప్రారం భించిన తన సేవా కార్య క్రమాలకు మళ్లీ పునరంకి తం అవుతానని తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో తన వెంట నడిచిన లైన్స్ క్లబ్ సభ్యుల త్యాగాలను, సేవలను తాను ఎప్పటికీ మరువలే నని,వారికి ప్రత్యేక కృతజ్ఞ తలు మంజూరు చేయించారని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు.అదేవిధంగా మక్తల్,నారాయణ పేట, మరికల్ వయా నారాయణపేట మీనాస్ పూర్ వరకు అలాగే నారాయణపేట--పేరపల్ల--మద్దూరు--కోస్గి రహదారులను నాలుగు లైన్ల రహదారులుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ రహదారులను కోస్గి రేడియల్ రింగ్ రోడ్డుతో పాటు మరికల్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో నారాయణపేట మెడికల్ హబ్‌గా,ఇండస్ట్రియల్ ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.దీంతో నారాయణపేట ప్రాంత ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఒకవైపు సాగునీటిని అందిస్తూ,మరోవైపు వాణిజ్యపరమైన అభివృద్ధికి బాటలు వేస్తూ నారాయణపేట రూపురేఖలను మార్చుతామని కుంభం శివ కుమార్ రెడ్డి అన్నారు.

### రైతుల నష్టపరిహారంపై దుష్ప్రచారం చేయొద్దు..

గతంలో జిల్లా మెడికల్ కాలేజీ కోసం ఇచ్చిన 30 ఎకరాలకు భూ

అన్నారు.నాకు ఇక పదవులు అవసరం లేదని పార్టీలకు అతీతంగా అందరికీ సేవలు అందిస్తానని తెలిపారు.రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,చిట్టెం.అభిజయ్ రెడ్డి లు కలిసి తమ తండ్రి చిట్టెం.వెంకటేశ్వర రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని రాబోయే తరానికి వారు నాయకులుగా ఉంటూ వారి శేష జీవితాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి అంకితం చేసి సేవ మరియు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు...చిట్టెం. వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో పట్టణంలోని యశోద హాస్పిటల్ లో మెడికల్ క్యాంపు, వీల్స్ అండ్ మీల్స్ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 10వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరపున ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ బట్టడ్, పట్టణ అధ్యక్షులు రవికుమార్ గౌడ్, లయన్ కుంభం శివకుమార్ రెడ్డిలు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.అనంతరం సివిఆర్ భవన్ లో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

శనివారం - 22 -ఆగష్టు - 2026

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి
## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

ఫనా మోటార్స్‌ను ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు




( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫనా మోటార్స్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫనా మోటార్స్ నిర్వాహకులను అభినందించిన రవీందర్ యాదవ్.. వినియోగదారులకు నాణ్యమైన కార్ సర్వీసులు, ఫోమ్ వాషింగ్ తదితర సేవలను అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో ఫనా మోటార్స్ మరింత అభివృద్ధి చెంది, మంచి పేరు సంపాదించాలని కోరుకున్నారు. ఫనా మోటార్స్ నిర్వాహకులు రవీందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జి.టి వసంత శ్రీనివాస్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, సర్పంచ్ గీత వీరేశం, మాజీ కౌన్సిలర్లు జూపల్లి శంకర్, కానుగు అంతయ్య, నందకిషోర్, చిన్న యాదగిరి, మాజీ సర్పంచ్ మచ్చేందర్, మాజీ ఎంపీటీసీ హన్య నాయక్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, చెర్క శివ, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపంటలు సమృద్ధిగా పండాలి... ప్రజలు సంతోషంగా ఉండాలి
## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్
## కంసాన్‌పల్లిలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ, మైసమ్మ బోనాలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ, మైసమ్మ బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు పూజలు నిర్వహించి గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామ ప్రజలు ఐకమత్యంతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రవీందర్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గీత యాదయ్య, గీత వీరేశం, ఉప సర్పంచ్ కంది యాదయ్య గౌడ్, మాజీ సర్పంచులు మచ్చేందర్, బద్దుల శ్రీశైలం, దామోదర్, మాజీ ఎంపీటీసీ హన్య నాయక్ , నాయకులు రామకృష్ణ రెడ్డి, శ్రీను, హనుమంతు, శివ, వీరేశం, లింగం గౌడ్, బాలరాజు, మల్లేష్, బాలవర్ధన్ రెడ్డి, వినోద్, శివ కుమార్, నరేష్, లోకేష్, పి. బాలరాజు, మహమూద్, అశోక్, నవీన్, శ్రీకాంత్, సంజు నాయక్, సతీష్, రఘు, హరీష్, శివ నాయక్, ఉదయ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు వైరాలో ఎంప్లాయ్‌మెంట్
## కార్డు రిజిస్ట్రేషన్ మేళా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం .....
## జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం, ఆగస్టు–21: లోకల్ గైడ్:వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఖమ్మం ఆధ్వర్యంలో నేడు (ఆగస్టు 22న) ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైరాలో ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్ మేళా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలోనే కొనసాగుతున్నప్పటికీ, వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రంతో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నేరుగా హాజరై మాన్యువల్‌గా దరఖాస్తు ఫారం నింపవచ్చని తెలిపారు. అనంతరం అభ్యర్థుల వివరాలను ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా నమోదు చేసి, ఎంప్లాయ్‌మెంట్ కార్డు పొందే విధంగా అవసరమైన సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యలో ఎలాంటి కోర్సులను ఎంచుకోవాలి, వివిధ కెరీర్ అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఉద్యోగ మేళాలు, శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి తెలిపారు.కావున వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్‌తో పాటు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి కోరారు.

## గణేష్ ఉత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి - శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ చంద్రకళ.




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంషాబాద్, ( లోకల్ గైడ్ ): గణేష్ ఉత్సవాల విజయవంతనికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు సమన్వయంతో కృషి చేయాలని శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ చంద్రకళ తెలిపారు. ఇక ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం తదితర కార్యక్రమాలను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయం పనిచేయాలని కోరారు. గణేష్ ఉత్సవాలు, ఊరేగింపు, నిమజ్జన ఏర్పాట్లపై శుక్రవారం జీ హెచ్ ఎం సి పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా, సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రద్దీ నిర్వహణ, శాంతిభద్రతలు, ఊరేగింపు మార్గాల నిర్వహణ ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తుపై చర్చించారు. ఇంజినీరింగ్ శివరేజ్, జలమండలి విభాగాల అధికారులు రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, లైటింగ్, నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు, వ్యర్థాల తొలగింపు నిమజ్జనం అనంతరం శుభ్రపరిచే చర్యలపై వివరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు నీటి వనరులు, నిమజ్జన ప్రదేశాలు, నీటి వనరుల భద్రత, అవసరమైన ముందస్తు జాగ్రత్తలపై తమ సూచనలు అందించారు.విద్యుత్ శాఖ అధికారులు సమావేశంలో పాల్గొని గణేష్ ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ భద్రత, విద్యుత్ తీగలు, స్తంభాల తనిఖీ, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల సరిచేయడం, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాట్లు, ఊరేగింపు విగ్రహాలకు విద్యుత్ తీగల నుండి తగినంత దూరం ఉండేలా చర్యలు చేపట్టేందుకు తమ సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సంబంధిత సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కూడా సూచించారు.ఈ సమావేషంలో పాల్గొన్న శంషాబాద్ జోన్ డీసీపీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శోభయాత్ర నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు . ఇక శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని తెలిపారు . శాంతియుతంగా ఉత్సవాల నిర్మాణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రజలు వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ విగ్రహాలను ప్రతిష్టించాలని సూచించారు. ఇక గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక ఉత్సవ కమిటీ నిర్వాహకులు తమ సూచనలు సలహాలను చేయాలని కోరారు. ఈ సమావేశంలో లా ఠ ఆర్డర్, ట్రాఫిక్ ఏసీపీలు , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (మెయింటెనెన్స్), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సివరేజ్ జ్ బోర్డ్ జలమండలి అధికారులు అధికారులు, ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విద్యుత్ శాఖ అధికారులు, అలాగే భాగ్యనగర్ ఉత్సవ సమితి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు హాజరయ్యారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులు మరియు భాగ్యనగర్ ఉత్సవ సమితి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమ...

## సిద్ధాపూర్ డంపింగ్
## యార్డు రద్దు కోసం చట్టసభల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తా

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ( ఎస్ డి వీపీ జేఏసీ )ఆధ్వర్యంలో

స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నవీన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా,కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ఏకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డు ను ఏర్పాటు చేయడం కోసం 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీ కి బదలాయిస్తూ జీవో ఆర్టీ నెంబర్ 641ని తీసుకువచ్చిందని,ఈ జీవో రద్దు కోసం చట్టసభల్లో ప్రజల పక్షానా పోరాటం చేయాలని సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్ డి వి పి జేఏసీ ) నాయకులు స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అడజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ...సిద్ధాపూర్ గ్రామం పచ్చని పంట పొలాలతో కళకళలాడుతూ ఉంటుందనీ, ఈ ప్రాంతం కూరగాయల ఉత్పత్తికి ప్రసిద్ధి. జిల్లాలో ఎక్కడా లేని పశు సంపద ఈ ప్రాంతం యొక్క సొత్తు, ఇక్కడి ప్రజానీకం వ్యవసాయం మరియు పాడి సంపద మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో అమెజాన్, నాట్కో, ఎమ్ఎసెన్, మైక్రోసాఫ్ట్, పోకర్న లాంటి పేరెన్నిక గల భారీ పరిశ్రమలు ఉన్నాయి. ముస్లింలు మరియు హిందువులు పవిత్రంగా భావించే జహంగీర్ పీర్ దర్గా అలానే అనేక ప్రాచీన దేవాలయాల పవిత్రతకు ఈ డంపింగ్ యార్డు వలన భంగం వాటిల్లుతుందనీ అన్నారు. సిద్ధాపూర్ తో పాటు సుమారు 50 గ్రామాల ప్రజల జీవన విధానం పై ప్రభావం చూపే ఈ డంపు యార్డు ను రద్దు చేయాలని, జీవో ఆర్టీ నెంబర్ 641 ను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం పై ప్రజల పక్షాన చట్ట సభల్లో పోరాటం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లపుడూ ప్రజలా పక్షాన నిలబడతా అని, సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డు రద్దు కోసం ప్రస్తుతం జరుగుతున్న పోరాటం సరిపోదని, పోరాటాన్ని ఉధృతం చేయాలని జేఏసీ నాయకులను కోరారు.జేఏసీ ఎలాంటి పోరాట కార్యక్రమాలు నిర్వహించినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ప్రజలు స్వేచ్ఛందంగా పోరాటంలోకి



వచ్చేవిధంగా జేఏసీ కృషి చేయాలని,రాజకీయాలకు అతీతంగా యువతను ఈ ఉద్యమంలోకి వచ్చేవిధంగా అవగాహన కల్పించాలని, రాష్ట్రంలో రాజకీయ భవిషత్ యువతదే అన్నారు.జేఏసీ కోరిన విధంగా చట్ట సభలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తానని మాట ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (స్డవీపీ జేఏసీ ) చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్,కో ఆర్డినేటర్ తిరుమలయ్య,కో చైర్మన్లు బోధనం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే బాలయ్య, ఈశ్వర్ నాయక్, భూక్యా రజిత కో కన్వీనర్లు రవీంద్రనాథ్, అర్జునప్పు, శ్రీకాంత్, ఆకాష్ నాయక్, మహేష్, సలహాదారులు అబ్దుల్ రబ్ జామి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, మహేష్, రవి, శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్ )సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఖాళీలు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీసీ , బీపీసీ గ్రూపుల్లో స్ సి , స్ టీ కేటగిరీలకు సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు తమ అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లను అర్హత నిబంధనల మేరకు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.9493188945

## విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.శుక్రవారం దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో కొనసాగుతున్న ఎస్ టి బాలుర వసతి భవన నిర్మాణ పనులను పరిశీలించి,పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.వసతి గృహ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థుల సంఖ్య,విద్యాబోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని,కళాశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్,అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని,నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్,వార్డు,ల్యాబ్,మందుల నిల్వలను పరిశీలించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు,వైద్య సేవలు,ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న గర్భిణుల ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యులు,స్టాఫ్ నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్లు విధులలో అందుబాటులో ఉండాలని,సమయపాలన పాటించాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులలో సాధారణంగా నమోదు అయ్యే వ్యాధుల వివరాలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం జన్నారం మండలం కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,విద్యాబోధన ఇతర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ వెంట దండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్,అధికారులు తదితరులు ఉన్నారు.

## సర్--2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేయాలి

### ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి అవసరమైన ఆధారాలు సేకరించాలి

### సర్ పై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి




ఖమ్మం, ఆగస్టు -21: లోకల్ గైడ్:సర్--2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సర్--2026పై



ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు.ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించడం అని తెలిపారు.సర్ ప్రక్రియపై ప్రతి అధికారి, సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్‌పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు, తండ్రి--కొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాత--మనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు.పేరు మార్పు, పేర్లలో వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్ పరిష్కారంపై ఓటర్ల నుంచి పేరు మార్పుకు గల కారణాన్ని వివరిస్తూ డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఆధారాలను పరిశీలించి కేసులను పరిష్కరించాలని తెలిపారు.ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయం స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసు అందజేసిన ప్రతి విషయాన్ని బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.పేరు వ్యత్యాసాల కేసులకు ముందుగానే విచారణ తేదీలను నిర్ణయించి, నోటీసులు జారీ చేసే సమయంలోనే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 27 నుంచి విచారణలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.మిగిలిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేసే సమయంలో ఓటర్ల వద్ద 11 రకాల ధృవపత్రాల్లో ఏవైనా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంబంధిత ధృవ పత్రాలు లేని అర్హులైన ఓటర్లకు కుల ధృవ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కుల ధృవపత్రం కోసం ప్రత్యేక దరఖాస్తు నమూనా రూపొందించామని, ధృవపత్రాలు లేని ఓటర్లతో ఆ దరఖాస్తును పూర్తి చేయించి, కుల ధృవపత్రం జారీకి అవసరమైన అన్ని పత్రాలను సేకరించాలని సూచించారు. ఓటర్లకు 11 రకాల ధృవ పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన ఆధారాలను సమర్పించేలా వారిని చైతన్యపరచాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్హత గల ఓటరు ఓటును పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేరు మార్పు సంబంధిత అనామలీస్‌కు శనివారం నుంచే నోటీసుల తయారీ ప్రారంభించాలని, సోమవారం నుంచి ఇతర ఓటర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.సర్ ప్రక్రియలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఎల్ఏలను భాగస్వాములను చేసి నోటీసులు, విచారణ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు పేరును తుది జాబితాలో ఉండేలా వారి సహకారం తీసుకోవాలని అన్నారు. విచారణ తేదీని ఒకసారి మాత్రమే వాయిదా వేసే అవకాశం ఉంటుందని, ఓటరు విచారణకు హాజరై అవసరమైన ఆధారాలు సమర్పించకపోతే తుది ఓటర్ల జాబితా నుంచి ఆ ఓటు తొలగిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.విచారణల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపి ఎన్నికల సంఘం అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులను గుర్తించి విచారణ ప్రక్రియలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తుదిజాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారునికి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (లోకల్ గైడ్ )వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి సిరిసిల్లలోని ప్రతిష్టాత్మక వాలీబాల్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికైన సుల్తానాబాద్‌కు చెందిన యువ క్రీడాకారుడు మునీబ్‌ను శుక్రవారం సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్ ఆధ్వర్యంలో మునీబ్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే మునీబ్ లాంటి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరు. మునీబ్ సాధించిన ఈ అవకాశం సుల్తానాబాద్ యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం అని ముత్యాల రవీందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మునిసిపల్ కౌన్సిలర్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు గాజుల రాజమల్లు, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, కౌన్సిలర్ లు వర ప్రదీప్, గాదాసు రవి, , కుమార్, సుల్తానాబాద్ ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, మొబిన్, అజ్జు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మెషిన్.

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పంపిణీ పథకం ద్వారా ఆటోమేటిక్ కుట్టు మిషన్ లను100శాతం రాయితీతో అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హ్టట్ప్://ట్గోబ్ఎంఎంస్.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా సెప్టెంబర్ 13లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మహిళల18నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని,నిరుద్యోగ మహిళలు,పేదలు,నిరాదరణకు గురైన వితంతు,ఒంటరి,వికలాంగులు,అనాధ మహిళలకు,టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించనున్నట్లు తెలిపారు.తెల్లరేషన్ కార్డు,ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని,కనీస అక్షరాస్యత కలిగి ఉత్తీర్ణులై ఉండాలని,ఆధార్ కార్డు,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని,కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణులకు 1లక్ష 50వేల రూపాయలు,పట్టణ వాసులకు 2లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు.2023-24 సంవత్సరంలో బీసీ ఓబీఎంఎస్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కారని,పథకం మంజూరు కొరకు దరఖాస్తుదారులు డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత కుల,ఆదాయ,నివాసం,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,విద్యా అర్హతలు, టైలరింగ్ శిక్షణ అనుభవం తదితర ధృవీకరణ పత్రాలతో గ్రామీణులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం,పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 13లోగా దరఖాస్తులు సమర్పించాలని,ఆన్లైన్ చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించనిచో ఆ ధరఖాస్తు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.

## ఘనంగా సస్టెయిన్‌ఎక్స్ 2026 సదస్సు

### భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధమైన నిర్మాణ సంస్థలు

### తెలంగాణ ఐటి జాయింట్‌సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి

గండిపేట్, ఆగస్టు 21 లోకల్ గైడ్ : స్థిరమైన అభివృద్ధి, బాధ్యతాయుత నాయకత్వం, భవిష్యత్‌కు సిద్ధమైన సంస్థల నిర్మాణంపై సమగ్ర చర్చలకు వేదికైన సస్టెయిన్‌ఎక్స్ వార్షిక సదస్సు 2026 శుక్రవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి సర్కిల్ డివిజన్ పరిధిలోని వట్టి నాగులపల్లి ఈవెంటర కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు . తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ (టీఎఫ్ఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, సంస్థల ఉన్నతాధికారులు, నిపుణులు, సామాజిక రంగ ప్రతినిధులు ఆతిథ్యం ఇచ్చారు. హైదరాబాద్ మౌలిక వసతుల భవిష్యత్తుపై ఐఏఎస్ అధికారి తెలంగాణ ఐటి జాయింట్‌సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి జ్యోత

## ఆమనగల్లులో ఘనంగా శ్రీ కట్టు మైసమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ జాతరోత్సవం




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 21.రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ పరిధిలోని చెరువుకట్ట వద్ద శ్రీ కట్టు మైసమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ జాతరోత్సవాన్ని ఈ నెల 23వ తేదీన అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు."నకుల జనుల క్షేమం కోసం.. శ్రీ కాళీమాత!! అఖండ విజయ ప్రాప్తి కోసం!!" అనే ఆధ్యాత్మిక సంకల్పంతో నిర్వహించే ఈ జాతరోత్సవానికి ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.ప్రత్యేక పూజలు -- హోమాలుఈ నెల 23-08-2026, ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం 6 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 7 గంటలకు అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు, 7.30 గంటలకు కంకణధారణ, 8 గంటలకు శ్రీ గాయత్రి మహాదేవి అభిషేకాలు, 9 గంటలకు పూజలు, అగ్ని ప్రజ్వలన నిర్వహించనున్నారు.ఉదయం 10 గంటలకు శ్రీ కాళీ ప్రత్యంగిరా మహాదేవి విశేష హోమ కార్యక్రమం నిర్వహించనుండగా, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, నివేదనలు, బలిహరణలు చేపట్టనున్నారు. అనంతరం 12.30 గంటలకు ఆశీర్వచన స్వస్తి, తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.27న అమ్మవారికి సామూహిక బోనాలుజాతరోత్సవంలో భాగంగా ఈ నెల 27వ తేదీ గురువారం అమ్మవారికి సామూహిక బోనాల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆమనగల్లు పరిసర గ్రామాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన



ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనేలా నిర్వహించనున్న ఈ వార్షికోత్సవ జాతరోత్సవాన్ని భక్తులందరి సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కావున ఆమనగల్లు పరిసర ప్రాంతాల ప్రజలు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వి రాములు సూచించారు.శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి,ఆయేపెల్లి గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు.ఆయన మాట్లాడుతు రీ సర్వే పనుల పురోగతి క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా కొనసాగుతుందని,రీ సర్వే ప్రక్రియకు రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.రీ సర్వే పనులను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ కు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి ..

### --- ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి .

### --- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గువ్వల బాలరాజు.




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 21:విద్యార్థుల భవిష్యత్ కు ప్రభుత్వం భరోసా ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యువమోర్చా అధ్యక్షులు అరవింద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా వనపర్తి జిల్లా కేంద్రంలోనే జన్మించి విద్యాభ్యాసాన్ని కొనసాగించానని, విద్యార్థుల సమస్యలు తనకు ప్రత్యక్షంగా తెలుసన్నారు.క్రిమినల్ పనులు చేసే రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడని, అందుకే విద్యార్థులను క్రిమినల్స్ అంటుంటాడని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గువ్వల బాలరాజు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు



చేయడం ముఖ్యమంత్రికి తగదని, విద్యార్థులను సమస్యలతో ఇబ్బంది పెట్టకుండా వారి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.గత పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత ఏర్పడిందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అనేకమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేకపోవడంతో కొన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక, ఉన్నత విద్య , ఉద్యోగ అవకాశాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ, బీజేవైఎం తరఫున ఆయన డిమాండ్ చేశారు.అంతకు ఎబీవీపీ ఆధ్వర్యంలో పట్టణం లో భారీ ర్యాలీ తీశారు. అనంతరం సభ జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందే బాబయ్య, సబిరెడ్డి వెంకట్ రె డ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్ నా థ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంటంపల్లి పురుషోత్తం రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, కల్పన, జిల్లా సీనియర్ నాయకులు బండారు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, కృష్ణ గౌడ్, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, 26వ వార్డు కౌన్సిలర్ విజయ్, సీనియర్ నాయకులు సీతారాములు, చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, యువమోర్చా రాష్ట్ర నాయకులు కదిరి మధు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు, గోపీనాథ్, నవీన్, చందు, చింతకాయల శివ, వెంకటేష్ నాయక్, చిన్న రాయుడు విద్యార్థి విద్యార్థినీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

### ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి , ఆగస్టు 21 (లోకల్ గైడ్ ) :శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా సింగరేణి మండలంలోని పలు దేవాలయాలు, నివాసాల్లో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి ప్రతిమలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పండ్లు, పూలు, పిండి వంటకాలు తదితర నైవేద్యాలను సమర్పించి సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి, ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం సమర్పించి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి తరలివచ్చి సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. వ్రతం అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి

జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతర నిఘా



ఖమ్మం, ఆగస్టు -21: లోకల్ గైడ్:గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.పల్లిపాడు--ఏన్కూర్ మార్గంలో నిమ్మవాగు ద్వారా వైరా చెరువుకు ప్రవహిస్తున్న నీటిని, ఏన్కూర్ వద్ద సీతారామ కాలువ 18ఎల్ లింక్ (రాజీవ్ సాగర్) ద్వారా నాగార్జున సాగర్ కాలువకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఏన్కూరు ఎన్ఎస్పీ 52వ కిలోమీటర్ వద్ద ఉన్న రెగ్యులేటర్‌ను కలెక్టర్ పరిశీలించి, అక్కడ నీటి మట్టం, ప్రవాహం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా కాలువల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించారు.కల్లూరు మండలం పాయపూర్ వద్ద మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పుణ్యపురం మేజర్ కాలువ ద్వారా చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. కల్లూరు-- బత్తులపల్లి మార్గంలో ఎన్ఎస్పీ 21 వ ప్రధాన కెనాల్ ద్వారా కల్లూరు పెద్ద చెరువు కు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.కప్పలబంధం వద్ద ఎన్ఎస్పీపై మధిర బ్రాంచ్ కెనాల్ చీలే 72వ కిలోమీటర్ ప్రాంతాన్ని తనిఖీ చేసి నీటి ప్రవాహ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధిర బ్రాంచ్ కెనాల్ నుంచి చీలే అవుట్ ద్వారా మేజర్ కాలువకు చేరుతున్న నీటిని వెన్నవల్లి, నేలపాడు, తెలగవరం గ్రామాల వద్ద పరిశీలించారు.మధిర బ్రాంచ్ కెనాల్ 24వ కిలోమీటర్ వద్ద ఆంధ్రప్రదేశ్-- తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న రెగ్యులేటర్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. రెగ్యులేటర్ ద్వారా జరుగుతున్న నీటి ప్రవాహం, దిగువ ప్రాంతాలకు అందుతున్న నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వేంసూరు మండలంలోని లంకాసాగర్ చెరువుతో పాటు వివిధ చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా చెరువులకు నీరు చేరుతున్న విధానం, నీటి లభ్యత తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కృష్ణా బేసిన్ పరిధిలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఎస్ఈ శ్రీకాంత్, వైరా ఈఈ బాబురావు, సత్తుపల్లి ఈఈ అర్జున్, డిఈ లు, ఏఇ లు తదితర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా ప్రైవేట్ టీచర్ల ఆందోళనకు బీజేపీ మద్దతు.




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 21: ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ టీచర్లు చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీజేపీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు ప్రైవేట్ టీచర్ల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. రూపారెడ్డి హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించడంతో పాటు, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.న్యాయం జరిగే వరకు వారి పోరాటానికి బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు.

## ఎసిబి వలలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని లింగయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి13వేల లంచం తీసుకుంటు ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కింది.లింగయ్యపల్లి గ్రామానికి చెందిన సందెవేని తిరుపతి నూతన ఇంటి నిర్మాణానికి అనుమతి కోసం పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా ఆమె 15వేల లంచం డిమాండ్ చేసింది.చివరకు13వేలకు ఒప్పందం కుదరడంతో శుక్రవారం కార్యాలయానికి నగదు తీసుకుని వెళ్లగా నగదు వద్దని ఫోన్ పే ద్వారా స్నేహితుల ఖాతాకు డబ్బులు బదిలీ చేయాలని సూచించింది.ఈ విషయమై బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.కాగా ఎసిబి డిఎస్పి మధు ఆధ్వర్యంలో అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేశారు.13వేల నగదు బదిలీ అయిన అనంతరం కార్యదర్శి వరలక్ష్మిని అధికారులు అదపులోకి తీసుకుని ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి ఆమెను అరెస్టు చేశారు.

## ఎఐవైఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఆగస్టు 22న అఖిల భారత యువజన సమాఖ్య తాండూరు మండల 3వ మహాసభలను జయప్రదం చేయాలని తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్ పిలుపునిచ్చారు.1959 నుండి నేటి వరకు సమరశీల పోరాటాలు విభజనుల కోసం,నిరుద్యోగ యువత పడుతున్న బాధలు,ఎలాంటి షూరిటీ లేకుండా బ్యాంకు లోన్లు ఇవ్వాలని,ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లోని 2లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి,యూత్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి,నిరుద్యోగ భృతి ఇస్తామన్నా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి హాజరవుతారని తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\